మంగళవారం 1 ఆగస్టు 2023

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ఏపీలోని 69 నదులను అనుసంధానం చేయడం ముఖ్యం. ఈ అనుసంధాన ప్రక్రియ పూర్తైతే.. నీటి సమస్యే ఉండదు. ఉత్తరాంధ్రలో వంశధార, నాగావళి ప్రధాన నదులు.. వీటి కింద అనేక నదులు ఉన్నాయి. ఉత్తరాంధ్రలో నదులను అనుసంధానం చేసేలా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు చేపట్టాం. వంశధార - గోదావరి నదులను అనుసంధానం చేయొచ్చు.. కానీ జగన్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం**
**జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం:
**2264.9 కి.మీ.**

31-7-2023
నడిచిన దూరం:
**14.9 కి.మీ.**

# పోలవరం ప్రాజెక్టుపై జగన్‌రెడ్డి తీవ్ర నిర్లక్ష్యం

## పార్లమెంట్ సాక్షిగా వెల్లడించిన కేంద్రం

- చంద్రబాబు హయాంలో ఫిబ్రవరి 2019లోనే మొత్తం ప్రాజెక్టు ఖర్చుపై రెండవ సవరణ
- ఈ సవరణ ఆధారంగా ప్రతిపాదన పంపటంలో 15 నెలలు జాప్యం చేసిన జగన్‌రెడ్డి ప్రభుత్వం
- డిసెంబర్ 2020 నుండి కీలక సమాచారం కోరిన కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ
- పలుమార్లు గుర్తు చేసినా గత రెండున్నరేళ్లకు పైగా స్పందించని జగన్ ప్రభుత్వం



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పింది అక్షరాల వాస్తవరూపం దాల్చింది. గత శుక్రవారంనాడు జరిగిన విలేఖరుల సమావేశంలో.. నవ్యాంధ్రకు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి శనిగా మారిన వైనాన్ని 1 గంట 15 నిమిషాలకు పైగా చేసిన ప్రజెంటేషన్‌లో అంకెలు, ఆధారాలతో ఆయన వివరించారు. చంద్రబాబు దాడికి ధీటైన సమాధానం ఇవ్వలేని జగన్ ప్రభుత్వం నీటిపారుదల శాఖామంత్రి అంబటి రాంబాబుతో రంకెలు, అరుపులు చేయించి వాస్తవాన్ని కప్పిపుచ్చే విఫల ప్రయత్నం చేసింది.

3

## ఉమ్మడి పౌరస్మృతి ఎన్నికలకు ముందు లేనట్లే

- విషయం అంతా ఈజీ వ్యవహారం కాదన్న అభిప్రాయం
- మరింత విస్తృత చర్చలు, పరిశోధన అవసరం
- ముందుగా కొన్ని భాజపా పాలిత రాష్ట్రాల్లో అమలుకు వ్యూహం
- రానున్న సాధారణ ఎన్నికల అనంతరమే తుది అడుగులు

వివరాలు 3వ పేజీలో..

జగన్ దంపతులను రక్షించడానికి

## అజయ కల్లాం అల్లకల్లోలం

- వర్ల రామయ్య

వివరాలు 10వ పేజీలో..

అంబటి రాయుడిపై

## అమరావతి రైతుల ఆగ్రహం

వివరాలు 8వ పేజీలో..

## ఏడు వేల ఓట్లు తొలగించారు

-కలెక్టర్‌కు పయ్యావుల కేశవ్ ఫిర్యాదు

11

# ఊళ్లు కడతానని స్విమ్మింగ్ పూల్స్ కడుతున్నాడు!



- వివరాలు 4,5 పేజీలో..

- నాసిరకం ఇళ్లు కట్టడంలో జగన్ దే రికార్డు
- ఈడుకుంటూ వెళ్తే కానీ కనిపించని పునాదులు
- డిల్లీలో రాష్ట్రం పరువుతీస్తున్న వైసిపి ఎంపీలు
- పార్టీని వదిలినోళ్లకు థ్యాంక్స్... వారు వెళ్లాక బలపడ్డాం
- కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా
- ముండ్లమూరు బహిరంగసభలో యువనేత లోకేష్

పార్లమెంట్‌లో మణిపూర్‌పై

## పట్టువీడని ప్రతిపక్షాలు

గందరగోళాల మధ్య ఉభయ సభలు నేటికి వాయిదా



సాగునీటి ప్రాజెక్టుల నిర్లక్ష్యంపై

## చంద్రబాబు క్షేత్రస్థాయి కదనం

2

పెన్నా టు వంశధార ప్రాజెక్టుల పదిరోజుల సందర్శన నేటి నుంచి



# ఉమ్మడి పౌరస్మృతి ఎన్నికలకు ముందు లేనట్లే

- విషయం అంతా ఈజీ వ్యవహారం కాదన్న అభిప్రాయం
- మరింత విస్తృత చర్చలు, పరిశోధన అవసరం
- ముందుగా కొన్ని భాజపా పాలిత రాష్ట్రాల్లో అమలుకు వ్యూహం
- రానున్న సాధారణ ఎన్నికల అనంతరమే తుది అడుగులు

దేశ వ్యాప్తంగా రాజకీయాన్ని ఇటీవలి కాలంలో వేడెక్కించిన 'ఉమ్మడి పౌర స్మృతి' ప్రతిపాదనపై పార్లమెంటు స్థాయిలో చర్చలు వచ్చే సంవత్సరం జరగనున్న సాధారణ ఎన్నికల తరువాతనే వీలుకానున్నట్లు తెలుస్తోంది. ఇది చాలా క్లిష్టమైన అంశమని, మరిత విస్తృత చర్చలు, పరిశోధన అవసరమని.. కావున పార్లమెంట్ చట్టం ద్వారా ఉమ్మడి పౌరస్మృతి(యూనిఫామ్ సివిల్ కోడ్)ని అమల్లోకి తెచ్చేందుకు చేపట్టాల్సిన ప్రక్రియ వచ్చే ఎన్నికల తరువాతే వీలౌతుందని బీజేపీ కేంద్ర నాయకత్వం, సంబంధిత కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా భావిస్తున్నట్లు సమాచారం.

భారతదేశంలో విస్తరించివున్న సామాజిక వైవిధ్యం, భిన్న సంస్కృతులు, సంప్రదాయాల నేపథ్యంలో.. వివాహం, విడాకులు, వారసత్వం, ఆస్తి హక్కులకు సంబంధించిన విషయాల్లో దేశవ్యాప్తంగా ఒకేకోడ్‌ను అమలులోకి తీసుకురావటంలో పలు ఇబ్బందులుంటాయని, వీటన్నింటిని నిశితంగా పరిశీలించి, చిక్కు ముడులను విప్పి ఒక ఉమ్మడి కోడ్‌ను తీసుకురావటానికి సమయం పడుతుందని కేంద్రపెద్దల తాజా ఆలోచనగా తెలుస్తోంది.

బీజేపీ ఎప్పటి నుంచో అయోధ్యలో రామాలయ నిర్మాణం, జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తినిచ్చిన రాజ్యాంగ అధికరణ 370, ఉమ్మడి పౌర స్మృతులకు సంబంధించి తమ నిర్దిష్టమైన అభిప్రాయాలను వెల్లడిస్తూ ఆ మేరకు కృషి చేస్తూ వచ్చింది. ఆర్టికల్ 370ని ఇప్పటికే రద్దుచేయగా.. రామాలయ నిర్మాణం చకచకా సాగుతోంది. తమ ప్రధాన జాతీయ అజెండాలో ఇక మిగిలింది ఉమ్మడి పౌరస్మృతే. ఈ విషయంలో కూడా ఇప్పటికే కొన్ని అడుగులు పడ్డాయి.

ప్రస్తుత 22వ జాతీయ లా కమిషన్ ఉమ్మడి పౌరస్మృతిపై దేశవ్యాప్తంగా అభిప్రాయాలు, సూచనలు కోరుతూ నెలసమయం ఇస్తూ జూన్ 14న నోటిఫికేషన్ ఇచ్చి ఈ గడువును జులై 28 వరకు పొడిగించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూన్ 28న భోపాల్‌లో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఒకే దేశం-ఒకే స్మృతి నినాదాన్నిచ్చి ఉమ్మడి పౌర స్మృతిని రూపొందించాలని పిలుపు నిచ్చి రాజకీయ కాక పుట్టించారు. సున్నితమైన ఈ అంశంపై కాంగ్రెస్ తో సహా ఇతర ప్రతిపక్ష పార్టీలు ఆచితూచి వ్యవహరిస్తూ.. ప్రభుత్వం బిల్లు పెట్టిన తరువాత మాట్లాడతామన్నాయి. తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు స్పందిస్తూ మైనార్టీ వర్గాల అభిప్రాయాలకు భిన్నంగా వ్యవహరించమని స్పష్టం చేశారు. ఉమ్మడి స్మృతి అంశాన్ని కూలంకుషంగా పరిశీలించిన 21వ జాతీయ లా కమిషన్ దేశంలో నెలకొన్న వైవిధ్య పరిస్థితుల నేపథ్యంలో ఉమ్మడి స్మృతి ప్రస్తుతం వీలుకాదని స్పష్టం చేసింది. అయినా ప్రస్తుత కమిషన్ ఈ విషయాన్ని తిరగదోడింది.

ఉమ్మడి స్మృతి పరిధి, పలు చిక్కుముడుల పరిస్థితుల్లో పార్లమెంట్ చట్టం రానున్న ఎన్నికల్లోగా చేయటం కష్టసాధ్యమని భావించిన బీజేపీ కేంద్ర నాయకత్వం వేరే ఆలోచన చేసినట్లు సమాచారం. అదేమంటే... ఉమ్మడి స్మృతి అంశం రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో ఉంది కనుక బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో స్థానిక చట్టాల ద్వారా అమలు చేసి, వాటి ఫలితాలను పరిశీలించి వచ్చే సంవత్సరం జరగనున్న ఎన్నికల తరువాత దీనిపై తుది అడుగులు వేయటం. బీజేపీ పాలిత ఉత్తరాఖండ్ ఈ విషయంలో ఇప్పటికే వడివడిగా ముందుకు సాగుతుండగా మధ్యప్రదేశ్, గుజరాత్‌లు అదే ప్రయత్నంలో ఉన్నాయి. గోవాలో ఇప్పటికే ఉమ్మడి స్మృతి అమలులో ఉంది.

గిరిజనుల్లో వివాహం, విడాకులు, వారసత్వం, ఆస్తి హక్కులకు సంబంధించి వివిధ సాంప్రదాయాలు ఆచరణలో ఉన్నాయి. పైగా రాజ్యాంగ అధికరణ 371, (ప్రత్యేక ప్రాంతాల చట్టాలు(స్పెషల్ ఏరియాస్ యాక్ట్) గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు రక్షణ కల్పిస్తున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని.. ఉమ్మడి స్మృతి విషయాన్ని పరిశీలించిన పార్లమెంటరీ స్థాయి సంఘం అధ్యక్షుడు, సీనియర్ బీజేపీ నేత సుశీల్ కుమార్ మోడీ గిరిజన జాతులను ఉమ్మడి స్మృతి పరిధి నుంచి తొలగించాల్సిన అవసరం ఉందని ఇటీవల వ్యాఖ్యానించటం విశేషం. ఈయన వ్యాఖ్య ఈ విషయంపై చర్చ తీవ్రతను పెంచింది.

ఈ చర్చలో భాగంగా.. పలు మతాల సంప్రదాయాల అనుచరణలో ముఖ్యంగా మహిళలు వివక్షకు గురౌతున్నారని.. మొదటగా అన్ని మతాల సూత్రాలలో ఉన్న ఈ వివక్షతను అంతమొందించి పురుషులతో సమానంగా మహిళలకు హక్కు కల్పించవచ్చున్న ఆలోచన ఉత్పన్నమైంది. జూన్, జులై మాసాల్లో ఊపందుకున్న ఉమ్మడి స్మృతి అంశంపై ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టటం దుస్సాధ్యం. అయితే.. మోదీ ప్రభుత్వానికి బిల్లు ప్రవేశపెట్టటానికి వచ్చే సంవత్సరంలో జరగనున్న ఎన్నికలకు ముందు పార్లమెంట్ శీతాకాల, బడ్జెట్ సమావేశాల రూపంలో మరో రెండు అవకాశాలున్నాయి.

అయినా.. తమ జాతీయ ఎజెండాలో మూడవ ప్రధాన అంశమైన ఉమ్మడి పౌర స్మృతిపై దేశ వ్యాప్తంగా చర్చకు శ్రీకారం చుట్టిన ప్రధాని మోడీ, ఇతర అగ్ర నాయకత్వం ఈ అంశంపై సావధానంగా వ్యవహరించి ఎన్నికల అనంతరమే తుది అడుగులు తీసుకునే అవకాశం ఉందని స్పష్టమౌతోంది.

# పోలవరం ప్రాజెక్టుపై జగన్‌రెడ్డి తీవ్ర నిర్లక్ష్యం

## పార్లమెంట్ సాక్షిగా వెల్లడించిన కేంద్రం

చంద్రబాబు జగన్‌పై ఆరోపణ చేసిన మూడవ రోజునే పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ముఖ్యమంత్రి జగన్ అల సత్వాన్ని, నిర్లక్ష్యాన్ని, బాధ్యతారాహిత్యాన్ని రాజ్యసభ సాక్షిగా వెల్లడించింది. వైసీపీ రాజ్యసభ సభ్యుడు వి విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో జగన్‌రెడ్డి అసలు రూపం బట్టబయలైంది.

ఎంతో కష్టపడి ఫిబ్రవరి 2019లోనే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు ఖర్చు అంచనా రెండవ సవరణకు తగు స్థాయిలో కేంద్ర ఆమోదం సాధించినా.. ప్రతిపాదనలు కేంద్రానికి పంపటం, దానిపై వారడిగిన వివరణలకు స్పందించడంలో తీవ్ర జాప్యంచేసి ప్రాజెక్టు వ్యయానికి తుది అనుమతి సాధించలేని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నిర్వాకం పార్లమెంట్ సాక్షిగా వెల్లడై అయనను దోషిగా నిలబెట్టింది. విజయసాయిరెడ్డి ప్రశ్నకు కేంద్రం ఇచ్చిన సమాధానం మేరకు..

1. 2017-18 ధరల మేరకు అప్పటి చంద్రబాబు ప్రభుత్వం పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు రెండవ సవరణ ఖర్చు అంచనాను రూ.55,548.87 కోట్లుగా ప్రతిపాదించగా.. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు చెందిన ఎడ్వయిజరీ కమిటీ ఫిబ్రవరి 2019లో జరిగిన తమ 141వ సమావేశంలో ఆ అంచనాను అంగీకరించింది. మరి కొంత పరిశీలన అనంతరం సవరించిన ఖర్చును రూ.47,725.74 కోట్లుగా నిర్ధారించడం జరిగింది.
2. ఈవిధంగా నిర్ధారించబడిన ఖర్చు ఆధారంగా పెట్టుబడి అనుమతి కోసం జగన్‌రెడ్డి ప్రభుత్వం డిసెంబర్ 2020లో అనగా దాదాపు సంవత్సరంన్నర అనంతరం పోలవరం ప్రాజెక్టు ఆథారిటీ(పిపిఏ)కి ప్రతిపాదన పంపింది.
3. ఆ ప్రతిపాదనను పరిశీలించిన పీపీఏ పోలవరానికి సంబంధించి కొంత అదనపు సమాచారాన్ని కోరింది. ముఖ్యంగా ప్రాజెక్టుకు సంబంధించి సామాజిక,ఆర్థిక సర్వే చేపట్టటం, నీటి పంపిణీ కాల్వలకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేయటం, సవరించిన నిర్మాణ లక్ష్యాల షెడ్యూలు తయారు చేయటం వంటివి
4. పీపీఏ కోరిన సమాచారం గురించి ఎన్నోసార్లు గుర్తు చేసినా ఇప్పటికీ జగన్‌రెడ్డి ప్రభుత్వం వాటికి సంబంధించిన సమాచారం, డాక్యుమెంట్లు, తీసుకున్న చర్యల గురించి స్పందించలేదు. అంటే దాదాపు రెండున్నరేళ్లకు పైగా అత్యంత కీలకమైన పోలవరం ప్రాజెక్టు విషయంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదన్న వాస్తవం స్పష్టమైంది.
5. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆధీనంలో ఉండే వ్యయవిభాగం జూన్ 5, 2023న పోలవరంలో 41.15 మీటర్ల ఎత్తు మేరకే నీటిని నిల్వ చేయటానికి అయ్యే ఖర్చుకే అంగీకారం తెలిపింది. దీన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించాల్సివుంది. పనులవారీగా విధించిన వ్యయ పరిమితులను సడలించడానికి కూడా వ్యయ విభాగం అంగీకరించింది.

రాజ్యసభలో కేంద్రం వెల్లడించినపై వివరాల మేరకు సవరించిన అంచనాల మేరకు ప్రతిపాదనలు పంపటంలో జరిగిన సంవత్సరంన్నర జాప్యానికి, సవరించిన అంచనాల మేరకు పెట్టుబడి అనుమతి కోరుతూ పంపిన ప్రతిపాదనపై కేంద్రం అడిగిన సమాచారం ఇవ్వటానికి రెండున్నరేళ్లకు పైగా ఇప్పటి వరకు జరిగిన ఆలస్యానికి ముఖ్యమంత్రి జగన్ రెడ్డే పూర్తి బాధ్యత వహించాలి. ఈ నిర్లక్ష్యం జీవనాడి పోలవరం ప్రాజెక్టు ప్రాధాన్యత పట్ల జగన్‌రెడ్డి అవగాహనారాహిత్యాన్ని నగ్నం చేసింది. కనుకనే 2020 నాటికే పూర్తి కావాల్సిన పోలవరం 2030కికూడా పూర్తికాలేని పరిస్థితికి కారణం పోలవరానికి జగనే శాపం కావటం కదా! కాబట్టే చంద్రబాబు ఈజ్ ఆల్వేస్ రైట్. జగన్ రెడ్డి ఆల్వేస్ రాంగ్.



# పెద్దాయన అశీస్సుల కోసమే వచ్చాం

## టీడీపీ అధినేతను కలిసిన మంచు మనోజ్ దంపతులు

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ దంపతులు కలిశారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని టీడీపీ అధినేత నివాసానికి మనోజ్, మౌనిక వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. సినిమాలకు చాలాకాలం గ్యాప్ ఇచ్చిన మంచు మనోజ్ ఇటీవలే భూమా మౌనికను పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా, మనోజ్ దంపతులు... చంద్రబాబును కలవడం చర్చనీయాంశంగా మారింది. చంద్రబాబుతో భేటీ అనంతరం మనోజ్ మాట్లాడుతూ.. "మా అబ్బాయి పుట్టినరోజు.. సందర్భంగా పెద్దాయన అశీస్సుల కోసం వచ్చాం. మా పెళ్లయ్యాక చంద్రబాబును కలవడం కుదరలేదు. చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశాం. రాజకీయ ప్రవేశంపై సందర్భం వస్తే మౌనిక చెబుతుంది? అని మంచు మనోజ్ మీడియాకు వివరించారు.



# ఊళ్లు కడతానని స్విమ్మింగ్ పూల్స్ కడుతున్నాడు!



దర్శి: జగన్ కొత్త పథకం ప్రారంభించాడు, అ పథకం పేరు 'సైకో స్విమ్మింగ్ పూల్స్'. ఇళ్లు కాదు ఊళ్లు కడుతున్నా అని బిల్డప్ ఇచ్చి స్విమ్మింగ్ పూల్స్ కడుతున్నాడని యువనేత నారాలోకేష్ ఎద్దేవా చేశారు. దర్శి నియోజకవర్గం ముండ్లమూరు బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లడుతూ... జగన్ సెంటు స్థలాల పేరుతో రూ.7 వేల కోట్ల స్కాం కి పాల్పడ్డాడు. పేదలకు ఉండటానికి పనికిరాని స్థలాలు ఇచ్చాడు. అ స్థలాల లెవెలింగ్ పేరుతో మరో రూ.2,200 కోట్లు కొట్టేసాడు. చిన్న వర్షం వస్తేనే ఆ స్థలాలన్నీ స్విమ్మింగ్ పూల్స్ లా తయారవుతున్నాయి. .మొన్న వారం రోజులు వరుసగా వర్షాలు పడ్డాయి. అప్పుడు ప్యాలస్ బ్రోకర్ సజ్జల పరిగెత్తుకుంటూ జగన్ దగ్గరకు వెళ్లాడు. సార్ సెంటు స్థలాలు అన్ని మునిగి పోయాయి పునాదులు కూడా కనపడటం లేదు అన్నాడు. అప్పుడు జగన్ ప్యాలస్ బ్రోకర్‌ని రెండు పీకాడు. ఈత కొట్టు కుంటూ వెళ్లు పునాదులు కనిపిస్తాయి అన్నాడు. జగన్ కడుతున్న ఇళ్లు సంసారానికి పనికిరావు అని వైసిపి ఎమ్మెల్యే నల్లపు రెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి అంటే మరీ అంత ఘోరంగా కడుతున్నారా అనుకున్నా. కానీ ఇప్పుడు కొన్ని వీడియోలు చూసా, చేత్తో తోస్తే గోడలు పడిపోతున్నాయి. జగన్ అంత చెత్త ఇళ్లు కడుతున్నాడు. ఇప్పటి వరకూ ఇందిరమ్మ ఇళ్లలో క్వాలిటీ. ఆ రికార్డ్‌ని జగన్ బద్దలుకొట్టాడు.

## దర్శినేలపై పాదయాత్ర చేయడం అదృష్టం

యువగళం..మనగళం..ప్రజాబలం. దర్శి దద్దరిల్లింది. శ్రీ గుంటి గంగా భవాని అమ్మవారి ఆలయం ఉన్న పుణ్య భూమి దర్శి.భౌద్దారామం ఉన్న నేల దర్శి. స్వాతంత్ర్యం రాకముందే ఎయిర్పోర్ట్ ఉన్న ప్రాంతం దర్శి. సైకో పాలనపై మొదటి తిరుగు బాటు దర్శి నుండే ప్రారంభం అయ్యింది. మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీని గెలిపించారు. ఎంతో ఘన చరిత్ర ఉన్న నేలపై పాద యాత్ర చెయ్యడం నా అదృష్టం.

## వైసిపి ఎంపిలు ఏం చేస్తున్నారు?

పార్లమెంట్ సమావేశాలు జరుగుతుంటే వైసిపి ఎంపీలు ఢిల్లీలో ఏంచేస్తున్నారు? ఆప్షన్1. అవినాష్ జైలుకి వెళ్లకుండా లాబీయింగ్ చేస్తున్నారు. ఆప్షన్2. ప్యాలస్ బ్రోకర్ సజ్జలని సీబీఐ అరెస్ట్ చెయ్యకుండా ఆపే పనిలో బిజీగా ఉన్నారు. ఆప్షన్3. జగన్, అయన భార్య భారతిరెడ్డి గారిని సీబీఐ ఎంక్వైయిరి చెయ్యకుండా ఆపడానికి ఢిల్లీ పెద్దలు కాళ్లు పట్టుకుంటున్నారు. ఆప్షన్4. ఆల్ ది ఎబోవ్. 25 మంది ఎంపీలను ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హెూదా సాధిస్తా అన్నాడు జగన్. ప్రజలు 31 మంది ఎంపీలను ఇచ్చారు.

## జగన్ ఎలా పేదవాడు?

జగన్ కులం క్యాష్, జగన్ మతం క్యాష్, లక్ష కోట్లు అస్తి ఉన్నా, లక్ష రూపాయల చెప్పులు వేసుకొని తిరుగుతున్నా, వెయ్యి రూపాయల వాటర్ బాటిల్ తాగుతున్నా పేదవాడ్ని అంటూ అబద్ధం చెబుతాడు. బెంగుళూరు లో ప్యాలస్, హైదరాబాద్ లో ప్యాలస్, తాడేపల్లి లో ప్యాలస్, ఇడుపులపాయలో ప్యాలస్, ఇప్పుడు వైజాగ్‌లో మరో ప్యాలస్ కడుతున్నాడు. ఇన్ని ప్యాలస్‌లు ఉన్నా పేదవాడ్ని అని చెబుతాడు. సిమెంట్ కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత టివి, ఛానల్ ఉన్నా పేదవాడ్ని అని చెబుతాడు.

## కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్ జగన్!

జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్‌లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు బాదుడే బాదుడు, అర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు.

## దమ్ముంటే బిల్లులపై స్టిక్కర్లు వేయండి!

జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి. జగన్‌కట్టింగ్ మాస్టర్. అదిఎలాగో చెబుతాను. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్,బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసిన మొదటి సీఎం ఈజగన్.

## మహిళల కష్టాలు తీర్చేందుకే మహాశక్తి

జగన్ మహిళల్ని నమ్మించి మోసం చేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45ఏళ్లకే బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయ హస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మఒడి ఇస్తానని మోసం చేసాడు. 2,200 కి.మీ.ల పాదయాత్రలో మీ కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి: 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2)తల్లికి వందనం: ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు. ఇద్దరు ఉంటే రూ.30 వేలు. 3)దీపం పథకం: ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం: మహిళలకు ఉచిత ప్రయాణం.



## యువత భవితను దెబ్బకొట్టాడు!

జగన్ యువత భవిష్యత్తుపై దెబ్బ కొట్టాడు. యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలి అని జగన్ కోరుకుంటున్నాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జీఓ.77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువగళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3వేలు ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్ ఇస్తాం. పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

## మోటార్లకు మీటర్లు - రైతులకు ఉరితాళ్లు

జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని అదుకోకపోగా ఇప్పుడు మోటార్లకు మీటర్లు పెడుతున్నాడు. ఆ మీటర్లు రైతులకు ఉరితాళ్లు. మీటర్లు బిగిస్తే పగలగొట్టండి. టిడిపి మీకు అండగా ఉంటుంది. రైతుల బాధలు చూసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం.

## ఉద్యోగులకూ తప్పనివేధింపులు!

జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. ఇప్పుడు జిపిఎస్ అంటూ కొత్త డ్రామా మొదలు పెట్టాడు. పోలీసులకు 4 సరెండర్స్, 8టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జీపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు.పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది. ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని దివాలాకోరు ప్రభుత్వం ఇది.

## దళితులను చంపేస్తున్నారు!

డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం. తాడిపత్రి లో వైసిపి నేతల ఒత్తిడి తట్టుకోలేక దళిత సిఐ అనందరావు గారు ఆత్మహత్య చేసుకున్నారు. టిడిపి నేత జేసి ప్రభాకర్‌రెడ్డి, కార్య కర్తలపై కేసులు పెట్టాలని ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఒత్తిడి చెయ్యడంతోనే అనందరావు గారు ఫ్యాన్‌కి ఉరివేసుకొని చనిపోయారు. తాడిపత్రి వచ్చినప్పటి నుండి నాన్నకి టెన్షన్స్ పెరిగి ట్రాన్స్ ఫర్ కోసం ప్రయత్నం చేసారని పెద్ద కుమార్తె భవ్యశ్రీ చెప్పింది. జగన్ ఆ కుటుంబానికి అన్యాయంచేసాడు. అనందరావు కుటుంబాన్ని టిడిపి అదుకుంటుంది. అనందరావు ఆత్మహత్యకు కారణం అయిన వారిని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే శిక్షిస్తాం.

- (మిగతా వివరాలు 5లో)

## రాష్ట్రం పరువు తీస్తున్నారు!

ప్రత్యేక హెూదా సాధించాల్సిన వైసిపి ఎంపీలు రాష్ట్రం పరువు తీస్తున్నారు. ఒక ఎంపీ జిప్పు విప్పి దేశం మొత్తం చూపించాడు. ఒక ఎంపీ మర్డర్ కేసులో అరెస్ట్ కాకుండా తప్పించుకొని తిరుగుతు న్నాడు. ఒక ఎంపీ యూట్యూబ్ లో వీడియోలు, రీల్స్ చేసుకునే పనిలో బిజీగా ఉన్నాడు. ఒక ఎంపీ ఢిల్లీ లిక్కర్ స్కాం లో ఇరుకున్న కొడుకు ని కాపాడే పనిలో ఉన్నాడు. ఒక ఎంపీ భార్య, కొడుకు కిడ్నాప్ అయితే హైదరాబాద్ పారిపోయాడు. ఏ2 ఎంపీ ఏ స్కాం లో ఎంత వచ్చిందో లెక్కలు వేసుకునే పనిలో బిజీగా ఉన్నాడు. ఏ1 ప్యాలస్ లో పడుకున్నాడు. 31 ఎంపీలను యువత గెలిపిస్తే జగన్ యువత చేతికి చిప్ప ఇచ్చాడు.

## బిసిల రక్షణకు ప్రత్యేక చట్టం!

బీసీలు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూసాను. సైకోపాలనలో 26 వేల బిసిలపై అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. 15 ఏళ్ల పిల్లాడిని పెట్రోల్ పోసి తగలబెట్టి చంపేస్తే సీఎం స్పందించలేదు. అమర్నాధ్ గౌడ్ చేసిన తప్పేంటి? తన అక్కని వేధిస్తున్న వైసిపి కార్యకర్త వెంకటేశ్వర రెడ్డిని అడ్డుకున్నాడు. బీసీలు అంటే జగన్‌కి చిన్నచూపు. అమర్నాధ్ గౌడ్ బీసీ కాబట్టే జగన్ కుటుంబాన్ని పరామర్శించాడనికి కూడా వెళ్లలేదు. టిడిపి అమర్నాథ్ కుటుంబాన్ని అదుకుంది. మేం వచ్చాక అమర్నాధ్ గౌడ్‌ని చంపిన వారిని కఠినంగా శిక్షిస్తాం.

# ఊళ్లు కడతానని స్విమ్మింగ్ పూల్స్ కడుతున్నాడు!





## మైనారిటీలకు తప్పని చిత్రహింసలు

జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం,మిస్బా, హజీరా. ఇలా ఎంతోమంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హన్, విదేశీ విద్య,రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధికి నిధులుకూడా ఇవ్వడం లేదు.

## పార్టీనుంచి వెళ్లపోయిన వారికి థ్యాంక్స్!

ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలు జిల్లా ప్రజలు 2019లో టిడిపి గౌరవాన్ని నిలబెట్టారు. 4 సీట్లు గెలిపించారు. 2024 లో అధికారంలోకి వచ్చినవెంటనే ఉమ్మడి ప్రకాశం జిల్లాని గుండెల్లో పెట్టుకొని అభివృద్ధి చేస్తాం.2019లో వైసిపి 8సీట్లు గెలిచింది.టిడిపి ఎమ్మెల్యేని కూడాపార్టీలో చేర్చుకున్నారు.పార్టీలో ఎన్నోపదవులు అనుభవించి కొంతమంది పార్టీని వదిలిపెట్టి వెళ్ళిపోయారు. వాళ్ళందరికీ థాంక్స్. వారు వెళ్లిపోయిన తర్వాతపార్టీ బలోపేతం అయ్యింది.

## ప్రకాశం జిల్లాకు జగన్ ఏంచేశారు?

వైసిపికి ఇప్పుడు 9 ఎమ్మెల్యేలు ఉన్నారు అంటే జిల్లా ఎలా అభివృద్ధి చెందాలి? అభివృద్ధిలో దూసుకెళ్ళాలి. కానీ ఉమ్మడి ప్రకాశం జిల్లాకి జగన్ చేసింది ఏంటి? వెలిగొండ ప్రాజెక్ట్ పనులు ఏడాదిలో పూర్తి చేస్తానని 6సార్లు తేదీలు మార్చాడు. నడికుడి-కాళహస్తి పనులు రైల్వే పనులు పూర్తి అయ్యాయా? నేషనల్ ఇండస్ట్రియల్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ ఏర్పాటు కోసం టిడిపి హయాంలో భూసేకరణ చేసాం. ఆ ప్రాజెక్ట్ జగన్‌పాలనలో ఎత్తిపోయింది. రాయల్టీ, కరెంట్ ఛార్జీలు పెంచి గ్రానైట్ పరిశ్రమను దెబ్బతీసాడు.దొనకొండ వద్ద ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుచెయ్యాలని టిడిపి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధంచేసింది.ఆ ప్రాజెక్టుని జగన్ ప్రభుత్వం అటక ఎక్కించింది.

## ప్రకాశం అభివృద్ధిపై చర్చకు సిద్ధం

జగన్ పాలనలో గుండ్లకమ్మ ప్రాజెక్టును నాశనం చేసాడు. గేటు కొట్టుకుపోయింది. ప్రాజెక్టు లోని నీరు మొత్తం ఖాళీ చేసారు. జగన్ అసమర్థత కారణంగా గుండ్లకమ్మ ప్రాజెక్టు ప్రమాదంలోపడింది. 12వేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే ఏషియన్ పల్ప్ అండ్ పేపర్ పరిశ్రమను తీసుకొస్తే జగన్ తన్ని తరిమేసాడు. అది వచ్చి ఉంటే ఇక్కడ సుబాబుల్, జామాయిల్ రైతులకు ఎంతో మేలు జరిగేది. 8వ సారి ఛాలెంజ్ విసురుతున్నా 9మంది ఎమ్మెల్యేలు, 2 ఎంపీలు చర్చకురండి. ఎవరి హయాంలో ప్రకాశం అభివృద్ధి చెందిందో చర్చకు నేను రెడీ.

## అవినీతికి కేరాఫ్ గా మార్చిన మద్దిశెట్టి

దర్శి రూపురేఖలు మార్చేస్తాడని భారీ మెజారిటీతో మీరు మద్దిశెట్టి వేణుగోపాల్ ని గెలిపించారు. దర్శి అభివృద్ధి చెందిందా? వేణుగోపాల్ జీవితం మాత్రం మారిపోయింది. హైదరాబాద్‌లో 7 కోట్లు పెట్టి విల్లా కొన్నాడు, దర్శి నియోజకవర్గంలో 80 ఎకరాల భూమి కొన్నాడు, మార్టూరులో ఒక గ్రానైట్ ఫ్యాక్టరీ కొన్నాడు. దర్శిని అవినీతికి కేర్ ఆఫ్ అడ్రస్ గా మార్చాడు. అందుకే ఆయన పేరు మార్చా.. ఆయన పేరు వేణుగోపాల్ కాదు కలక్షన్ గోపాల్. తమ్ముడు శ్రీధర్ తో పాటు 5 మండలాలకు ఐదుగురు బంధువులను కలక్షన్ ఏజెంట్లుగా నియమించాడు.

## దర్శిలో పోస్టుకో రేటు

బోదనంపాడు గ్రామంలో సర్వే నెం. 227 లో దళితులకు చెందిన 25 ఎకరాల భూమిని కబ్జా చేసాడు కలక్షన్ గోపాల్. పోలవరం ఇసుక రీచ్ ల నుండి కోట్లాది రూపాయల ఇసుక దోచేస్తున్నాడు కలక్షన్ గోపాల్. దోపిడీలో కలక్షన్ గోపాల్ రూటే సెపరేటు. దర్శిలో ఏ అధికారిని ఎక్కువ కాలం పనిచెయ్యనివ్వడు కలక్షన్ గోపాల్ ఎందుకో తెలుసా? ఎస్సై పోస్టు 15లక్షలు, సిఐకి 20లక్షలు, తహసీల్దార్‌కి 20 లక్షలు. వైసిపి సర్పంచులు, కార్యకర్తలను కూడా వదలలేదు కలక్షన్ గోపాల్. ఏ అభివృద్ధి కార్యక్రమం జరగాలి అన్నా లక్షకు 10వేలు కమిషన్ ఇవ్వాల్సిందే. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చెయ్యాలన్నా కలక్షన్ గోపాల్‌కి కప్పం కట్టాల్సిందే. సర్పంచ్, ఎంపిటిసి కి 20 లక్షలు, ఎంపిపి, జెడ్పిటిసి లకు 30 లక్షల నుండి కోటి రూపాయల వరకూ రేటు పెట్టి అమ్మేసాడు.

## లెవెలింగ్ పేరుతో రూ.3కోట్లు స్వాహా

సింగిల్ విండో, ఏఎంసి చైర్మెన్ పదవులు కూడా వేలం వేసి అమ్మేసాడు. జనాలు ఉండలేని చోట సెంటు స్థలాలు ఇచ్చి లెవెలింగ్ పేరుతో రూ.3 కోట్లు కొట్టేసాడు. దర్శిలో ఎవరు వెంచర్ వెయ్యాలన్నా ఎకరానికి రూ.5 లక్షలు కప్పం కట్టాల్సిందే. కలక్షన్ గోపాల్ రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకి ఎక్స్ పోర్ట్ చేస్తాడు. బళ్లు ఖాళీగా రాకుండా వచ్చేప్పుడు ఇతర రాష్ట్రాల లిక్కర్ తెప్పిస్తాడు. కలక్షన్ గోపాల్, అయన అనుచరులు కలిసి గ్రావెల్ దందా చేస్తున్నారు. కలక్షన్ గోపాల్ చేసిన అవినీతి మొత్తం చెప్పాలి అంటే ఒక రోజు పడుతుంది. గ్రామాలు, మండలాల వారీగా దోపిడీ వివరాలు త్వరలోనే మా నాయకులు ప్రెస్ మీట్లు పెట్టి చెబుతారు.

## రూ.2వేల కోట్లతో అభివృద్ధిచేశాం!

దర్శిని అభివృద్ధి చేసింది టిడిపి. రూ.2 వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసాం. గ్రామాల్లో సిసి రోడ్లు, డబుల్ రోడ్లు, బ్రిడ్జ్ లు,పేదలకి ఇళ్లు, సాగు, తాగునీటి ప్రాజెక్టులు నిర్మించింది టిడిపి. కురిచేడులో గురుకుల పాఠశాల, దర్శిలో పల్లె వనం పార్క్, పశువుల అసుపత్రి భవనం, ట్రెజరీ బిల్డింగ్ నిర్మించాం. ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేసాం. 2024 లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం. దర్శి లో టిడిపి జెండా ఎగరేయండి. దర్శి చరిత్ర లో ఎప్పుడూ జరగని అభివృద్ధి చేస్తాం.

## వెలుగొండ ప్రాజెక్టు పూర్తిచేస్తాం!

అధికారంలోకి వచ్చాక దొనకొండలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తాం. ఎయిర్పోర్ట్ అభివృద్ధి చేస్తాం. దర్శి లో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు చేస్తాం. దర్శి సమీపంలో ఉన్న ఎన్ఎపి చెరువు దగ్గర ఫిల్టర్ బెడ్స్ చెడిపోతే రిపేర్ చేసే దిక్కులేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఫిల్టర్ బెడ్స్ మారుస్తాం. మూసి నదిపై వంతెన నిర్మిస్తాం. వెలిగొండ పూర్తి చేసి సాగు, తాగు నీరు అందిస్తాం. వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందిస్తాం. మొగిలి గుండాల రిజర్వాయర్ నిర్మిస్తాం. గుండ్లకమ్మ నదిపై లిఫ్ట్ ఏర్పాటు చేసి మోదేపల్లి నుండి గ్రామాలకు సాగునీరు అందిస్తాం. పొగాకు, మొక్కజొన్న, వరి, మిర్చి రైతుల సమస్యలు నేను చూసాను. మీ పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత నాది.

## కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటా!

17 రోజులు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పర్యటించాను. 8 నియోజకవర్గాల్లో పాదయాత్ర చేసాను. నన్ను ప్రజలు ఆదరించారు. మీరు చూపించిన ప్రేమ ఎప్పుడూ మర్చిపోలేను. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్ని వేధించిన ఏ ఒక్కరిని వదిలిపెట్టను. వడ్డీతో సహా చెల్లిస్తా. కార్యకర్తల్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటాను. భయం మా బయోడేటా లో లేదు. కేసులకు భయపడేది లేదు. ఎక్కువ కేసులు ఎవరి మీద ఉంటే వారికే నామినేటెడ్ పదవులు ఇస్తాం.















# దర్శి నియోజకవర్గంలో హోరెత్తిన యువగళం

## ముండ్లమూరు సభకు పోటెత్తిన జనసంద్రం / నేటితో ప్రకాశం జిల్లాలో ముగియనున్న పాదయాత్ర



దర్శి: రాష్ట్రంలో అరాచకపాలన ను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 171వరోజు దర్శి నియోజకవర్గంలో హోరెత్తింది. యువగళం రాకతో ముండ్లమూరు దద్దరిల్లింది. గ్రామంలోని వీధులన్నీ జనమయమయ్యాయి. ముండ్లమూరు బహిరంగసభ ప్రాంగణం జనంతో కిక్కిరిసిపోయింది. పెద్దఎత్తున మహిళలు యువనేతకు ఎదురేగి హారతులిస్తూ నీరాజనాలు పట్టారు. గ్రామాల్లో యువకులు, మహిళలు, వృద్ధులు యువనేతను కలిసి సమస్యలు విన్నవించుకున్నారు. మరికొద్దినెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలు పరిష్కరిస్తుందని భరోసా ఇస్తూ ముందుకు సాగారు. వేంపాడు క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర ముండ్లమూరు, పసుపుగల్లు, ఉల్లగల్లు మీదుగా కెలంపల్లి విడిది కేంద్రానికి చేరుకున్నారు. 171వరోజు యువనేత లోకేష్ 14.9 కి.మీ.లు పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2264.9 కి.మీ.ల మేర పూర్తయింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో యువనేత పాదయాత్ర మంగళవారంతో ముగిసి వినుకొండలో ప్రవేశించనుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 17రోజులపాటు 220 కి.మీ. మేర యువగళం పాదయాత్ర కొనసాగింది.

17రోజుల్లో 327మంది ప్రజలు రాతపూర్వకంగా వినతిపత్రాలు సమర్పించకోగా, వేలాదిమంది ప్రజలు నేరుగా యువనేతను కలుసుకొని తమ కష్టాలు చెప్పుకున్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా జనం రాత్రిపొద్దుపోయే వరకు యువనేత వెంట నడిచారు. ప్రకాశంజిల్లా పార్టీ కేడర్‌లో యువగళం పాదయాత్ర సరికొత్త జోష్ నింపింది.







## నీటి ప్రాజెక్టుకు పునరుద్ధరించండి: వేంపాడు రైతులు

దర్శి నియోజకవర్గం వేంపాడు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో మాకు 400ఎకరాలు పొలం ఉంది. ఇక్కడ రైతులంతా 2ఎకరాలు పొలం ఉన్న సన్న, చిన్నకారు రైతులే. మా పొలాలకు నీరు ఇచ్చేందుకు గత ప్రభుత్వం నీటి పథకాన్ని మంజూరు చేసింది. దాని నుండే గత 20ఏళ్లుగా మాకు నీరు అందుతోంది. నీరు అందించే మోటార్లు కాలిపోయి, పైపులైన్లు పాడైపోయి నేడు ప్రాజెక్టు నిరు పయోగంగా ఉంది. దీని గురించి ప్రస్తుత పాలకులు పట్టించుకోవడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామంలోని నీటి ప్రాజెక్టును పునరుద్ధరించి నీరు అందించాలి.

**లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పునరుద్ధరిస్తాం**

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సాగు, తాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యమయ్యాయి. సాగునీటికి ప్రభుత్వం నిధులు ఖర్చు చేయకుండా నిర్లక్ష్యానికి వహిస్తోంది. టీడీపీపాలనలో సాగు నీటి ప్రాజెక్టులు, వనరులపై రూ.68, 294 కోట్లు ఖర్చు చేశాం. జగన్ సిఎం అయ్యాక టీడీపీ చేసిన ఖర్చులో నాలు గోవంతు కూడా ఖర్చు చేయలేదు. ఎత్తిపోతల పథకాలకు కరెంటు బిల్లులు కట్టలేక మూలనబెట్టిన దివాలాకోరు ప్రభుత్వం రాజ్యమేలుతోంది. టీడిపి అధికారంలోకి రాగానే వేంపాడు రైతులకు సాగునీరందించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పునరుద్ధరిస్తాం.



## సాగునీరు అందించండి: పెద ఉల్లగల్లు గ్రామస్తులు

దర్శి నియోజకవర్గం పెదఉల్లగల్లు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామ పరిధిలో సైడు కాలువలు, పశువులు ఆసుపత్రి లేవు. గ్రామంలో సాకిరేవు వాగు నుండి మధుమంచి బ్రహ్మం చేను వరకు 200ఎకరాలకు ఎత్తిపోతల ద్వారా సాగునీరు అందించాలి. గ్రామంలోని అసైన్డ్ భూములకు పట్టాలు ఇప్పించాలి. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

**లబ్ధిదారులను గుర్తించి పట్టాలు అందజేస్తాం**

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామసీమలను పూర్తిగా గాలికొదిలేశారు. పంచాయతీలకు చెందిన రూ.9వేల కోట్లను జగన్ ప్రభుత్వం దొంగిలించింది. దీంతో గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా నిధుల్లేని దుస్థితి నెలకొంది. టీడీపీ పాలనలో 25వేల కిలోమీటర్ల సీసీరోడ్లు నిర్మించాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రైనేజీలు, పశువుల ఆసుపత్రి, సాగునీరు అందిస్తాం. దీర్ఘకాలంగా భూములు సాగుచేసుకుంటున్న వాస్తవ లబ్ధిదారులను గుర్తించి పట్టాలను అందజేస్తాం.

# ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పోటెత్తిన యువగళం!

●17రోజుల పాటు 220 కి.మీ. మేర సాగిన లోకేష్ పాదయాత్ర ● ప్రజల్లో చైతన్యం, పార్టీకేడర్‌లో ఉత్సాహం నింపిన యువనేత





రాష్ట్రంలో కోట్లాదిప్రజల గొంతుకగా మారి రోజురోజుకూ రెట్టించిన ఉత్సాహంతో ముందుకుసాగుతున్న యువగళం పాదయాత్ర మరో మైలురాయిని అధిగమించింది. జోరువర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో యువగళం జైత్రయాత్ర దిగ్విజయంగా పూర్తయింది. జూలై 15వతేదీన రాళ్లపాడు సరిహద్దుల్లో కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అడుగుపెట్టిన యువనేత లోకేష్ పాదయాత్ర 17రోజులపాటు నిర్విరామంగా సాగింది. ఉమ్మడి జిల్లాలో 8 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ 220 కి.మీ.ల మేర కొనసాగిన యువగళానికి ప్రకాశం జిల్లా ప్రజలనుంచి కనీవినీ ఎరుగని రీతిలో మద్దతు లభించింది. 50నెలల అరాచకపాలనలో బాధితులుగా మారిన ప్రజలకు నేనున్నానని భరోసా ఇస్తూ సాగుతున్న యువగళానికి అన్నివర్గాల ప్రజలు నీరాజనాలు పట్టారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రారంభమైన యువనేత పాదయాత్ర... కొండపి, కనిగిరి, మార్కాపురం, సంతనూతలపాడు, ఒంగోలు, అద్దంకి, దర్శి నియోజకవర్గాల్లో కొనసాగింది. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రాత్రి పొద్దుపోయేవరకు యాత్ర కొనసాగినా వేలాదిప్రజలు యువనేత కోసం రోడ్లవెంట ఎదురుచూడటం పార్టీశ్రేణులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

1983లో అన్న ఎన్టీఆర్ కోసం ఈవిధంగా జనం వేచిచూసేవారని, 40ఏళ్ల తర్వాత మళ్లీ అదేవిధమైన స్పందన ప్రజల్లో కన్పిస్తోందని సీనియర్లు చెబుతున్నారు. అధికారపార్టీ వైఫల్యాలు, అవినీతిని మాటల తూటాలతో యువనేత లోకేష్ ప్రజాక్షేత్రంలో ఎండగడుతున్న తీరు వైసిపి నేతలకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 17రోజుల పాదయాత్రలో ప్రతిరోజూ వేలాదిప్రజలు యువనేతను నేరుగా కలుసుకొని తమ సమస్యలు చెప్పుకోగా, 327మంది రాతపూర్వకంగా వినతిపత్రాలు సమర్పించారు. గ్రానైట్ పరిశ్రమదారులు, వర్కింగ్ ప్రొఫెషనల్స్, పొగాకు రైతులు, వివిధ సామాజికవర్గాలతో ముఖాముఖి సమావేశాల ద్వారా వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఒంగోలు, కనిగిరి, పొదిలి, చీమకుర్తి, అద్దంకి వంటి పట్టణాలతోపాటు మూరుమూల గ్రామాల్లో సైతం వివిధవర్గాల ప్రజలు కుటుంబసభ్యుడి మాదిరిగా యువనేతను ఆదరించారు. చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ఫోటోలు దిగుతూ యువనేత ముందుకుసాగుతున్న తీరు యువత, మహిళలు, వృద్ధులను ఆకట్టుకుంటోంది. దారిపొడవునా మహిళల గుమ్మడికాయలతో దిష్టితీస్తూ హారతులతో గ్రామాల్లోకి స్వాగతించడం యువనేతపై ప్రజల్లో నెలకొన్న అభిమానానికి అద్దం పడుతోంది. నాలుగేళ్లుగా తప్పుడు కేసులు, పోలీసుల వేధింపులతో నరకం అనుభవిస్తున్న పార్టీ కేడర్ కు యువనేత పాదయాత్ర మనోధైర్యాన్ని చేకూర్చింది.

### భరోసా కల్పించిన జయహో బిసి

ఒంగోలు రవిప్రియ ఫంక్షన్ ఎదుట 27-7-2023న నిర్వహించిన జయహో బిసి సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుంచి పెద్దఎత్తున బిసిలు తరలివచ్చారు. ఈ సదస్సులో వైసిపి పాలనలో బాధితులైన పలువురు బిసి మహిళలు వ్యక్తంచేసిన ఆవేదన అందరినీ కంటతడి పెట్టించింది. సైకో పాలనలో సమాజం మొత్తం భయాందోళనలతో బతుకోంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో బిసిల రక్షణ చట్టాన్ని అమల్లోకి తెస్తాం. అధికార మదంతో బిసిలను వేధించిన కామాంధులను రోడ్లపై వెంటాడి కటకటాల్లో పెడతాం. విదేశీవిద్య పథకంతో బిసిబిడ్డలకు ఉన్నత విద్యాభ్యాసానికి అవకాశం కల్పిస్తాం. పెద్దఎత్తున పరిశ్రమలు తెచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తాం. కులధృవీకరణ పత్రాల కోసం తరచూ అఫీసుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా సెల్ ఫోన్ ద్వారా ఒక్క బటన్ తో బిసిలకు శాశ్వత కులధృవీకరణ పత్రాలు అందేలా చర్యలు తీసుకుంటాం. పేదరికం లేని రాష్ట్రం కోసం కులవృత్తులను ప్రోత్సహించి, వారి ఆర్థిక స్వావలంబనకు చేయూతనిస్తామని యువనేత భరోసా ఇచ్చారు.

### సెల్ఫీ విత్ లోకేష్‌కి అనూహ్య స్పందన

ప్రతిరోజూ తనను కలుసుకునేందుకు వచ్చిన వేలాదిమంది ప్రజలు, అభిమానులు, కార్యకర్తలను నిరాశపర్చకుండా క్యాంప్ సైట్ లో నిర్వహించే సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తోంది. ప్రతిరోజు 1500 నుంచి 2000 మందితో యువనేత ఫోటోలు దిగుతున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 16రోజులపాటు జరిగిన పాదయాత్రలో 25వేలమందికి









పైగా యువనేతను కలిసి ఫోటోలు దిగారు. యువనేతతో ఫోటోలు దిగిన అభిమానులకు వారి ఫోన్లకే ఫోటోలు వెళ్లేవిధంగా అధునాతన ఫ్రీ మెజిక్ ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చారు. దీనిద్వారా ఫోటోలు దిగిన అభిమానులు తమ ఫోటోకోసం వెదుక్కునే అవసరం లేకుండా పాదయాత్రలో ఇచ్చే కార్డును స్కాన్ చేసినట్లయితే ఫోన్ కే వచ్చేస్తుంది. ఒంగోలు, అద్దంకి వంటి పట్టణాల్లో 2వేలమందికి పైగా ఫోటోలు దిగడం చూస్తే యువనేతపై ప్రజల్లో నెలకొన్న క్రేజ్ కు అద్దంపడుతోంది.

### సెల్ఫీ ఛాలెంజ్ తో వైసిపి నేతలకు ముచ్చెమటలు

యువనేత పాదయాత్ర సందర్భంగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ లోకేష్ విసురుతున్న సెల్ఫీ ఛాలెంజ్ లు అధికారపార్టీ నాయకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అధికారపార్టీ అవినీతిని కూడా ఈ కార్యక్రమం ద్వారా ఎండగడుతూ ప్రజలను ఆలోచింపజేస్తున్నారు. కేవలం రాజకీయ విమర్శ కాకుండా తమ హయాంలో జరిగిన అభివద్ధిని బేరీజు వేస్తూ సెల్ఫీ చాలెంజ్ విసురుతున్నారు.

### 1). నీ సైకో ప్రభుత్వానికి ఘోరీ కట్టేది వాళ్లే... రాసిపెట్టుకో!(17.07.2023)

రాష్ట్రంలో సైకో సర్కారు వికృత చేష్టలకు పరాకాష్ట ఈ దృశ్యం. పంచాయితీ ఎన్నికల్లో వైసిపికి మద్దతు ఇవ్వలేదన్న కక్షతో కొండపి నియోజకవర్గం తిమ్మపాలెంలో బిసి సోదరుడు మోరబోయిన మాల్యాద్రికి చెందిన కిరాణా షాపును జగన్ ప్రభుత్వం బుల్డోజర్ తో కూల్చేసింది. 20ఏళ్లుగా నడుపుకుంటున్న దుకాణాన్ని కూల్చివేయడంతో మాల్యాద్రి పొట్టచేతబట్టుకొని కనిగిరి ప్రాంతానికి వలసవెళ్లాడు. ఎస్సీ, ఎస్టీ, బిసిల ఓట్లతో అధికారం చేపట్టిన జగన్ ఆ వర్గాలపైనే ఉక్కుపాదం మోపుతూ అరాచకం సృష్టిస్తున్నాడు. ఏ బిసిలనైతే నువ్వు అణచివేస్తున్నావో... వారే నీ అరాచక ప్రభుత్వానికి ఘోరీ కట్టబోతున్నారు...రాసి పెట్టుకో జగన్మోహన్ రెడ్డీ!!

### 2). రైతుబాంధవుడు చంద్రన్న... యమకింకరుడు జగన్!(17.07.2023)

ఇవి గత టిడిపి ప్రభుత్వంలో అన్నదాతలకు ఇచ్చిన రైతురథాలు. యువగళం పాదయాత్ర సందర్భంగా మాలేపాడు శివార్లలో నాకు తారసపడ్డాయి. ఒక్క కొండపి నియోజకవర్గంలోనే 150 ట్రాక్టర్లు అందజేశాం. రైతును రాజుగా నిలపాలన్న లక్ష్యంతో చంద్రబాబు గారు పనిచేస్తే, జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని సైకో ప్రభుత్వం అన్నదాతలను ఉరికంభమెక్కిస్తోంది. ఈరోజు తెల్లవారు జామున కుప్పం నియోజకవర్గం గుడిపల్లిలో వైసిపి సర్కారు వేధింపులు తాళలేక ఎండిఓ కార్యాలయంలోనే గోవిందప్ప అనే రైతన్న ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎవరు రైతు బాంధవుడు? ఎవరు రైతుల పాలిట యమకింకరుడు?!

### 3).నేను 25వేల కి.మీ.ల సిసి రోడ్లు వేశాను...(17.07.2023)

కొండపి నియోజకవర్గం తిమ్మపాలెంలో నేను పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన సిసి రోడ్డు తాలూకు వివరాలతో కూడిన బోర్డు ఇది. రాష్ట్రవ్యాప్తంగా గత టిడిపి ప్రభుత్వంలో 25వేల కి.మీ.ల సిసి రోడ్లు నిర్మించాం. సైకో సర్కారు అధికారంలోకి వచ్చాక ఎఐఐబి ఇచ్చే నిధులను దారిమళ్లించి, కాంట్రాక్టర్లకు బిల్లులు పెండింగ్ లో పెట్టడంతో రాష్ట్రంలో రోడ్ల నిర్మాణానికి గుత్తేదారులు ముందుకురావడం లేదు. నీ దివాలాకోరు పాలనతో రోడ్లపై తట్టమట్టి పోసే దిక్కు లేకుండా చేశావు కదా జగన్మోహన్ రెడ్డీ?!

### ప్రతి 100 కి.మీ.లకు ఓ వరం

యువనేత పాదయాత్ర సందర్భంగా ప్రతి వంద కి.మీ.లకు ఓ అభివృద్ధి కార్యక్రమానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తూ సరికొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తాను ప్రకటించిన సంబంధిత కార్యక్రమాన్ని అమలుచేస్తామని చెబుతున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 2 శిలాఫలకాలను యువనేత ఆవిష్కరించారు.

### 1. అజీస్ పురంలో సమ్మర్ స్టోరేజ ట్యాంకుకు శిలాఫలకం (19.07.2023)

రాష్ట్రంలో 5కోట్లమంది ప్రజల ఆశీస్సులతో జనగళమే యువగళమై ప్రభంజనంలా సాగుతున్న యువగళం పాదయాత్ర ఈరోజు కనిగిరి అసెంబ్లీ నియోజకవర్గం అజీస్ పురం వద్ద 2100 కి.మీ. మైలురాయిని చేరుకుంది. అధికారంలోకి వచ్చాక అజీస్ పురంలో సమ్మర్ స్టోరేజి ట్యాంకు నిర్మాణం చేపట్టి, ఇంటింటికీ కుళాయిల ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తానని హామీ ఇస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

### 2. ఒంగోలులో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుకి హామీ (28.7.2023)

యువగళం పాదయాత్ర 2200 కి.మీ. మైలురాయికి చేరిన సందర్భంగా త్రోవగుంట(1వవార్డు)లో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. వానపడితే జలదిగ్బంధమవుతున్న ఒంగోలు నగరంలో ముంపు సమస్య పరిష్కారానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుకి హామీ ఇస్తూ శిలాఫలకం ఆవిష్కరించారు.

## ధాన్యం ఎగుమతులు నిషేధించడం రైతులకు నష్టం చేయడమే

**- పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి**



**కోవూరు (చైతన్యరథం):** ధాన్యం ఎగుమతులు నిషేధించడం రైతులకు నష్టం చేయడమే పోలంరెడ్డి దినేష్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం కొడవ లూరు మండలం నార్త్ రాజుపాలెం కళ్యాణ మండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ధాన్యం ఎగుమతులను నిషేధించడంతో ఒక్కసారిగా వరికి రేటు పడిపోయిందని, ఇప్పటికే నాలుగేళ్ళు రైతులు పూర్తిగా నష్టపోయారని అన్నారు. ధాన్యం మాఫియా పెట్రేగి పోయి రైతుల కష్టాన్ని దొచుకుంటే శాసన సభ్యులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గత ప్రభుత్వంలో రైతు సంతోషం కోసం అనేక పథకాలు ఏర్పాటు చేసి సబ్సిడీలు ఇచ్చి రైతులను ఆదుకుంటే నేడు రైతు భరోసా పేరుతో రైతు దగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ముఖ్యమంత్రితో మాట్లాడి కేంద్రాన్ని డిమాండ్ చేసి నిషేధం ఎత్తివేసేలా చూడాలని డిమాండ్ చేశారు.

## వరద గుప్పిట్లో కోనసీమ లంక గ్రామాలు



**అమరావతి (చైతన్యరథం):** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఉప్పొంగుతోంది. కొద్ది రోజుల కిందటి వరకు ప్రమాదకర స్థాయిలో ప్రవహించిన గోదావరి.. ప్రస్తుతం శాంతించింది. రెండు రోజులుగా వరద తగ్గుముఖం పట్టింది. ఇదిలా ఉండగా.. కోనసీమ లంకలు వరద గుప్పిట్లో మగ్గుతున్నాయి. సఖినేటిపల్లి మండలం టెకిసెట్టిపాలెం అప్పన రామునిలంక, కొత్తలంక గ్రామాలు వారం రోజులుగా నీటిలో నానుతున్నాయి. లంక గ్రామాలైన అప్పనరామునిలంక, కొత్తలంక, ఓఎన్జీసీ కాలనీలు పూర్తిగా జలదిగ్బంధంలో ఉండిపోయాయి. లంక గ్రామాల ప్రజలు రోజుల తరబడి నీళ్లలో ఉండిపోయారు. గ్రామాల్లోని ఇళ్లన్నీ నీటమునిగాయి. రహదారులు నీట మునిగిపోవడంతో పడవ ప్రయాణం అనివార్యమైంది. పడవలు లేని ప్రాంతాల్లో నడుము లోతు నీళ్లలోనే రాకపోకలు సాగిస్తున్న పరిస్థితి నెలకొంది. రాజోలు నియోజకవర్గంలోని సకినేటిపల్లి వద్ద సముద్ర పోటు ఎక్కువగా ఉండడంతో వశిష్ట గోదావరి ప్రవాహం నెమ్మదిగా ఉంది. రోజుల తరబడి వరద నీటిలో మనుగడ సాగించడం ఇబ్బందిగా ఉందని స్థానిక ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రాజకీయ కక్షసాధింపులో భాగంగానే మార్గదర్శిపై దాడులు

**- ఒక్క ఫిర్యాదు కూడా లేని సంస్థపై తప్పుడు పత్రికా ప్రకటనలా?**

**- వాలంటీర్ల ద్వారా సేకరించిన డేటా చౌర్యం వల్లే రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ కరువు**

**- రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తిన బొండా ఉమా**



**విజయవాడ (చైతన్యరథం):** మార్గదర్శి సంస్థపై జగన్మోహన్‌రెడ్డి రాజకీయ కక్షసాధింపులో భాగంగానే దాడులు చేయిస్తున్నాడని తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు మండిపడ్డారు. రామోజీరావుపై కక్షసాధింపులో భాగంగానే జగన్మోహన్‌రెడ్డి న్యాయస్థానాల తీర్పునకు వ్యతిరేకంగా మార్గదర్శిపై ఏకపక్ష దాడులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టబద్ధంగా వ్యాపారం చేస్తూ పన్నులు రూపేణా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుస్తున్న సంస్థపై అనేక కుట్రలు పన్ని అందులో భాగంగానే వేధింపులకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. పద్మవిభూషణ్ గౌరవం ఉన్న వ్యక్తికి ఇచ్చే మర్యాద ఇదేనా అని నిలదీశారు. ఒక్క ఫిర్యాదు కూడా లేని సంస్థపై కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి తప్పుడు పత్రికా ప్రకటనలు ఇచ్చే అధికారం జగన్మోహన్‌రెడ్డికి ఎక్కడిదని ప్రశ్నించారు. రాజకీయ కక్షసాధింపు కోసం సీబీసీఐడీని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. న్యాయస్థానం తీర్పులకు విరుద్ధంగా వ్యవహరించే అధికారులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. 1960 నుంచి ఈ రోజు వరకూ మార్గదర్శి పై ఒక్క ఫిర్యాదు కూడా లేదని గుర్తుచేశారు. చందాదారులకు నోటీసులు ఇచ్చి వారి ఇళ్లకు వెళ్లి మరీ బెదిరించి.. మార్గదర్శి సంస్థపైన్ల తప్పుడు ఫిర్యాదులు చేసే విధంగా వారిని వేధిస్తున్నారని ఆరోపించారు. వాలంటీర్ల ద్వారా జరిగిన వ్యక్తిగతక్తి సమాచార చౌర్యం వల్లే రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ కరవయ్యిందని ఉమా విమర్శించారు. ప్రశాంత్ కిషోర్ వ్యూహంతో అమలు చేస్తున్న.. ఈ విధానం వల్ల ప్రజల ఆస్తులు, ధన, మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. ఐదున్నర కోట్ల మందికి చెందిన డేటా దుర్వినియోగం వల్ల.. వైసీపీ బ్యాచ్ ఇప్పటికే 50 వేల కోట్ల పేదల భూములు కాజేసిందని ఆరోపించారు. విదేశాలకు డేటా అమ్ముకోవడం ద్వారా వేల కోట్లు సంపాదించుకోవచ్చని జగన్మోహన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని దుయ్యబట్టారు.

# నేటి నుంచి వినుకొండలో యువగళం పాదయాత్ర

**ఏర్పాట్లును పరిశీలించిన ఉమ్మడి గుంటూరు జిల్లా టీడీపీ నేతలు**



**వినుకొండ (చైతన్యరథం):** పల్నాడు జిల్లాలో యువగళం జన ప్రభంజనం సృష్టించబోతుందని టీడీపీ నేతలు జీవీ. అంజనేయులు, ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. నేతలు మీడియాతో మాట్లాడారు. "రేపు పల్నాడులోకి యువగళం ప్రవేశిస్తుంది. ఉమ్మడి గుంటూరు జిల్లా నేతలు, వేలాది మందితో ఘనస్వాగతం పలుకుతాం. పల్నాడు, గుంటూరు జిల్లాల్లో 7 నియోజకవర్గాల్లో పాదయాత్ర ఉంటుంది. వైసీపీ పాలనలో ప్రాజెక్టులను పడకేయించారు. ప్రాజెక్టులపై టీడీపీ వ్యయం చేసిన దాంట్లో 20 శాతం కూడా ఖర్చు పెట్టలేదు. జగన్ కమీషన్లు దండుకొని బిల్లులను మంజూరు చేశారు. చంద్రబాబు ప్రాజెక్టులపై రూ.68 వేల కోట్లు ఖర్చు పెట్టారు. తుది దశలో ఉన్న ప్రాజెక్టులను కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. మార్గదర్శిపై జగన్ కక్షసాధింపులను తెలుగు వారంతా గమనిస్తున్నారు. మార్గదర్శిపై ఫిర్యాదు చేయాలని ఖాతాదారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఎలాంటి ఆధారాలు, ఫిర్యాదు లేకపోయినా రామోజీరావుపై కేసు పెట్టారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టడం.. సీఐడీని వాడుకోవడం అనవాయితీ అయిపోయింది. కోర్టు అదేశాలను ఉల్లంఘించి సీఐడీని వినియోగిస్తున్నారు. తప్పులు చేస్తున్న అధికారులు భవిష్యత్తులు మూల్యం చెల్లించుకుంటారు." అని నేతలు హెచ్చరించారు.

# అంబటి రాయుడిపై అమరావతి రైతుల ఆగ్రహం



**- తమ సమస్యలను వినాలని కోరిన రైతులు**

**- పట్టించుకోకుండా వెళ్లిపోయిన రాయుడు**

**అమరావతి (చైతన్యరథం):** పొలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇవ్వాలని భావిస్తున్న ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడికి నిరసన సెగ తగిలింది. ఏపీ రాజధాని అమరావతి ప్రాంతంలోని తుళ్లూరు మండలం వెలగపూడికి సోమవారం వెళ్లారు. ఈ సందర్భంగా అమరావతి రైతులు ఆయనను కలిశారు. అమరావతికి మద్దతు పలకాలని రాయుడిని కోరారు. తమ సమస్యలను వినాలని అభ్యర్థించారు. తమకు మద్దతు తెలపకపోయినా పర్వాలేదు, సమస్యలను వినాలని రైతులు కోరారు. అయితే తనకు సమయం లేదని, మీ సమస్యలను మరోసారి వింటానని చెపుతూ రాయుడు అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో రాయుడుపై అమరావతి రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక వైసీపీ నేతల కోరిక మేరకు అంబటి రాయుడు అక్కడకు వెళ్లినట్లు సమాచారం.

# వైసీపీ ఇసుక మాఫియాకు బలైన విద్యార్థి

**- నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకం వల్లే నదిలో భారీ గుంతలు**

**- ఘటనకు వైసీపీ ఎమ్మెల్యే బాధ్యత వహించాలని టీడీపీ నేత పులివర్తి నాని డిమాండ్**

**- విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఆమరణ నిరాహార దీక్ష**

**తిరుపతి (చైతన్యరథం):** చంద్రగిరి నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా నిరోధించే వరకూ అమరణ నిరాహారదీక్ష కొన సాగిస్తానని చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పులివర్తి నాని అమరణ దీక్షకు దిగారు. అయితే ఆయన దీక్షను భగ్నం చేయడానికి పోలీసులు యత్నించారు. ఆమరణ దీక్ష భగ్నం చేస్తే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటానని పెట్రోల్ బాటిల్ పక్కన పెట్టుకుని మరీ దీక్షకు పులివర్తి నాని కూర్చున్నారు. చంద్రగిరి మండలం, రెడ్డివారిపల్లె స్వర్ణముఖి నదిలో ఇసుక రీచ్‌లో తీసిన గోతిలో పడి కర్నూల్‌కు చెందిన విద్యార్థి కార్తిక్ (19) మృతి చెందాడు. ఇసుక రీచ్‌కు గడువు ముగిసినా పోలీసులు దగ్గరుండి నదిలో 20 నుంచి 30 అడుగుల మేర ఇసుక తరలించటం వల్లే భారీ గుంతలు ఏర్పడ్డాయని పులివర్తి నాని అన్నారు. ఈత కోసమని నదిలోకి దిగిన విద్యార్థిని ఆ గుంతలు బలి తీసుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే స్వర్ణముఖినదిలో కార్తీక్ మృతి, ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని పులివర్తి నాని ఆరోపిస్తున్నారు. విద్యార్థి మృతికి స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి కుటుంబ సభ్యులకు రూ.కోటి నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఇసుక అక్రమ రవాణా దారులపై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేయాలని పులివర్తి నాని డిమాండ్ చేశారు. ఇసుక అక్రమ రవాణాతో రోజుకు కోటి అక్రమంగా సంపాదిస్తున్నా రని.. స్వర్ణముఖి నది చుట్టుపక్కల గ్రామాల్లో భూగర్భ జలవనరులు దెబ్బతింటున్నాయన్నారు. ఇసుక అక్రమ రవాణాను ప్రోత్స హించిన అధికారులను సస్పెండ్ చేయాలని పులివర్తి నాని డిమాండ్ చేశారు.



బాధితులకు న్యాయం చేయకుంటే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరిస్తున్న నాని

### అసలేం జరిగింది?

కర్నూలు జిల్లా డోన్‌కు చెందిన కార్తిక్ అనే విద్యార్థి.. తిరుపతి జిల్లాలోని చంద్రగిరికి సమీపాన ఉన్న ప్రైవేట్ కళశాలలో బ్యాచిలర్ అఫ్ ఫిజియోథెరపీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం సెలవు దినం కావటంతో తోటి స్నేహితులతో కలిసి రెడ్డివారిపల్లె సమీపాన స్వర్ణముఖి నదిలో ఈత కొట్టటానికి వెళ్లాడు. స్నేహితులంతా కలిసి నదిలో ఈతకు దిగారు. ఇసుక కోసం తీసిన గుంతలో కార్తిక్ మునిగిపోయాడు. ఇది గమనించిన తోటి మిత్రులు కేకలు వేయడంతో స్థానికులు అక్కడకు వచ్చి గుంతలో దిగి కార్తిక్‌ను బయటకు తీశారు. అప్పటికే అతను ప్రాణాలు వదిలాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలాస్థనికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం మృతదేహన్ని తిరుపతిలోని రుయాఆసుపత్రికి తరలించారు.

# ప్రజలను చైతన్యం చేసేందుకే ప్రాజెక్టుల సందర్శన!

**జాతి సౌభాగ్యానికి జలసిరియే రక్ష, జల రక్షణతో జనరక్షణ చేసిన వాడే నిజమైన రాజు అన్నారు, (మహాకవి వేమన)**

జగన్మోహన్ రెడ్డి పరి పాలనలో అత్యంత నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురై సాగునీటి రంగం పూర్తిగా పడకేసింది. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు వున్నా యన్నస్పృహ కూడా లేకపోయింది వైసీపీ ప్రభుత్వానికి. అత్యంత ప్రాధాన్యత వున్న సాగునీటి రంగాన్ని, రైతాంగం శ్రేయస్సును విస్మరించి అత్యంత సాగునీటి రంగాన్నిపూర్తిగా అటకెక్కించడంతో ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు ఆగస్టు ఒకటవ తేదీ నుండి తెలుగు నేలకు జలహారం పేరుతో సాగునీటి ప్రాజెక్టు లను సందర్శించడం కోసం రాష్ట్ర వ్యాప్త పర్యటన చేపట్టారు. జగన్ జమానాలో పడకేసిన సాగునీటి ప్రాజెక్టులను కర్నూలు నుండి శ్రీకాకుళం వరకు క్షేత్ర స్థాయికి వెళ్ళి పరిశీలించనున్నారు.పెన్నా నుండి వంశధార వరకు ప్రధాన నదులు పై వున్న కీలక ప్రాజెక్టులను పరిశీలించి ప్రధాన సాగునీటి రంగానికి జగన్ ప్రభుత్వం చేసిన నష్టాన్ని, వైఫల్యాలను, వివరించి, తెలుగుదేశం ప్రభుత్వం సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇచ్చి ప్రాజెక్టులు పూర్తి చేసిన విదానాన్ని ప్రజలకు వివరించి వారిని చైతన్య పరిచేందుకు చంద్రబాబు క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టారు. తెలుగు దేశం ప్రభుత్వం 2014 అధికారంలోకి వచ్చాక జల సంవరక్షణ మహాక్రతువును మహెూద్యమలా చేపట్టింది. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల కింద ఆయకట్టును గరిష్టస్థాయికి పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం 52 ప్రాజెక్టులు పూర్తిచేయాలని చేపట్టింది. ఈ పౌరవ రాష్ట్ర రైతాంగం పాలిట అశాకిరణం వంటిది. వానలు గతి తప్పుతున్నాయి, నదుల్లో జలాలు అడుగంటిపోతున్నాయి. సాగునీటి అవసరాలు నానాటికి పెరుగుతున్నాయి. ఈ అంశాలన్నింటిని పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉన్న 52 సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి నవ్యాంధ్రకు జలాభిషేకం చేయాలని నిర్ణయించింది. రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా తీర్చి దిద్ది ప్రతి ఎకరానికి నీటి భద్రత,రైతుకీ ఆర్థిక భద్రత కల్పించి ఆంధ్రప్రదేశ్ ను అకుపచ్చ రాష్ట్రంగా,అగ్రగామి రాష్ట్రంగా తీర్చి దిద్దడం కోసం జల సంవరక్షణకు పెద్ద ఎత్తున చేసిన కృషి ఫలితంగా సమగ్ర నీటినిర్వహణలో దేశంలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానం నిలిచి జల సంరక్షణలో ఆంధ్రప్రదేశ్ జయకేతనం ఎగరవేసింది. జలసంవరక్షణ కార్యక్రమాలు అయిన నీరు చెట్టు,నీరు ప్రగతి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమంగా చేపట్టి నీటి భద్రత పట్ల నిబద్ధతను చాటింది గత ప్రభుత్వం. సేద్యరంగానికి పెద్ద ఎత్తున జలసిరులు సౌభాగ్యం కల్పించి రైతులను లాభాల బాట పట్టించడమే ధ్యేయంగా చేపట్టిన కార్యక్రమాల వల్ల సమగ్ర నీటి నిర్వహంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో రెండవ స్థానంలో నిలిచింది. గత ప్రభుత్వం జలవృద్ధికి నిర్మాణాత్మక చర్యలు చేపట్టినట్లు నీతి ఆయోగ్ పేర్కొంది. విస్తృత నీటి పర్యావరణ వ్యవస్థలో కొత్త విధానాలను అనుసరించడం జలవనరులను లెక్కించడంలో అనుభవమున్న ప్రైవేటు సంస్థల సహకారం తీసుకోవడం వంటి చర్యలను ఆంధ్రప్రదేశ్ నుంచి ఇతర రాష్ట్రాలు తెలుసుకోవాలని నీతి ఆయోగ్ సూచించింది. జల సంవరక్షణ,ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణం,నదుల అనుసంధానం రాష్ట్రానికి ఎన్నో ప్రయోజనాలు చేకుర్చింది.గత ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించి సమర్ధ జలసంవరక్షణ ద్వారా ప్రతికూల పరిస్థితుల్లోనూ ,రాష్ట్రంలో వర్షపాతం ఆశించినంత లేనప్పటికి వ్యవసాయ అనుబంధ రంగాల్లో వృద్ధి రేటు సాధించింది. రాష్ట్ర విభజన జరిగి ఆర్థిక సంక్షోభాన్ని లెక్కచేయకుండా సాగు నీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి భారీగా నిధులు కేటాయించి ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులు చేపట్టి వాటిని పూర్తి చెయ్యడమే లక్ష్యంగా 2014-15 నుండి 2019 మార్చి వరకు రూ.68,293 కోట్లు ఖర్చు చేసింది గత ప్రభుత్వం.జల సంవరక్షణ కోసం వాన నీటిని భూగర్భ జలాలుగా మార్చడం,చెరువుల పూడిక తీత,గొలుసు కట్టు చెరువుల అభివృద్ధి,నీరు ప్రగతి,నీరు చెట్టు వంటి కార్యక్రమాలతో రాష్ట్రంలో వున్న 40 వేలపై చిలుకు చెరువులలో 67,93 కోట్ల ఘనపు మీటర్ల మట్టిని తీసి 524 క్యూబిక్ మీటర్ల చెరువు గట్లను పటిష్టం చేసింది.969 గొలుసు కట్టు చెరువులను అభివృద్ధి చెయ్యడం తో పాటు 62,670 చెక్ డ్యాములు, 16,834 ఊట చెరువులు నిర్మించి, అరు లక్షల 41వేల ఫారం ఫాండ్స్ తవ్వించింది. రాష్ట్రంలో వున్న 1,196 ఎత్తి పోతల పథకాల కింద 7,73 లక్షల ఎకరాల ఆయకట్టు వుంది.సాగు నీటి చరిత్రలో 527 ఎత్తి పోతల పథకాలను పునరుద్దరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ద్వారా నీటి ఎద్దడి వున్న రాయలసీమలో సైతం భూగర్భ జలాలు గణనీయంగా పెరిగాయి. నదుల అనుసందానంతో రాయల సీమకు సాగునీరు అందించి రత్నాల సీమగా మార్చడానికి గత



నీరుకొండ ప్రసాద్

తెలుగుదేశం ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేసింది. కరువు కాటకాలతో మగ్గిపోయే రాయలసీమను కరువు రహిత సీమగా మార్చేందుకు గోదావరి, కృష్ణా జలాల అనుసంధానం ద్వారా శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను రాయలసీమ ప్రాంతానికి మళ్లించి ఆ ప్రాంతంలో కరువును రూపుమాపాలని ప్రాధాన్యతా క్రమంలో సాగునీటి ప్రాజెక్టులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చెయ్యాలని అధికారులను,కాంట్రాక్టర్లను పరుగులు పెట్టించారు చంద్రబాబు. పోలవరం పూర్తయ్యేవరకు అగకుండా సముద్రంలోకి వృథాగా పోతున్న నీటిని రాయలసీమకు మళ్లించి నీటివెతల నుంచి దూరం చేసేందుకు ఉద్దేశించి చేపట్టిన పట్టిసీమ ప్రాజెక్టును అతి వేగంగా పూర్తిచేసి వృధాగా పోతున్న గోదావరి జలాలను కృష్ణాకు తరలించి, డెల్టాకి వచ్చే నీటిని శ్రీ శైలంలో నిలిపి పోతిరెడ్డి పాడుద్వారా రాయలసీమకు 451 టీఎంసీలు నీటిని తరలించి రాయల సీమలో కరువు ప్రాంతాలను ఆదుకొన్నది గత ప్రభుత్వం.విభజన కారణంగా మిగులు జలాల ఆధారంగా నిర్మాణం చేపట్టిన తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ-నీవా, వెలుగొండ ప్రాజెక్టులకు నీరు లభించని దుస్థితి నెలకొన్నది. అందుకే పోలవరం ప్రాజెక్టును వేగంగా పూర్తిచేసి కృష్ణా డెల్టాకు 80 టీఎంసీల నీటిని మళ్లించి డెల్టాకు వచ్చే నీటిని రాయలసీమకు సత్వరం మళ్లించి మిగులు జలాల ఆధారంగా చేపట్టిన ప్రాజెక్టులకు నీటిని కేటాయించి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని,తెలుగు గంగ,గాలేరు-నగరి,హంద్రీ-నీవా, వెలుగొండ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చెయ్యాలని పనులు పరుగులు పెట్టించారు చంద్రబాబు. హంద్రీ-నీవా పూర్తిచేసి చిత్తూరు జిల్లా కుప్పం వరకు తాగు, సాగు నీటిని అందించాలని, అలాగే గాలేరు-నగరి పూర్తిచేసి గండికోట నీటిని పులివెందుల వరకు నీటిని తరలించారు. గోదావరి జలాలు సద్వినియోగం చేసి రాయల సీమను ఆదుకొనేందుకు గోదావరి,పెన్నాను అనుసందానం ద్వారా 320 టీంసీలు గోదావరి జలాలు మళ్లించి రాయుల సీమకు సాగు నీరు అందించేందుకు వైకుంటపురం ప్రాజెక్టుకు గత తెలుగుదేశం ప్రభుత్వం టెండర్లు పిలిచి పనులు ప్రారంభించే సమయంలో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాన్ని నిలిపి వేసింది. గతంలో రాయలసీమలో కాలువలు ఉన్నాయి తప్ప కాలువల్లో నీరు వుండేది కాదు. తెలుగుదేశం ప్రభుత్వం పట్టిసీమ పూర్తి చేసి కృష్ణా డెల్టాకు వున్న కేటాయింపులను పోతిరెడ్డి పాడు ద్వారా రాయలసీమకు మళ్లించిన తరువాతనే ఆ కాలువల్లో నీరు పారింది.అనంతపురంలో బుక్కపట్నం చెరువు,కర్నూలు ముచ్చు మర్రి,గోరకల్లు,అవుకు సొరంగం, వరకు గండికోట చిత్రావతి ఎత్తి పోతల పథకం ద్వారా పులివెందులకు నీరివ్వడం జరిగింది.కృష్ణానీటిని శ్రీశైలం నుండి పోతిరెడ్డి పాడుహెడ్ రెగ్యులేటర్ ద్వారా అనంతపురం, కడప, చిత్తూరు, ప్రాంతాలకు హంద్రీ-నీవా,గాలేరు నగరి కాలువలకు నీటిని తరలించి రాయలసీమ రైతాంగాన్ని అదుకొన్నది గత తెలుగుదేశం ప్రభుత్వం. గొల్లపల్లి, జీడిపల్లి, మారాల, చెర్లోపల్లి జలాశయాలకు నీటిని తరలించడం జరిగింది.ధర్మవరం చెరువు,కొత్త చెరువు,రాప్తాడు పెద్ద చెరువులను నీటితో నింపింది గత ప్రభుత్వం.వందల కిలోమీటర్లు మేర కాలువల్లో నీరు ప్రవహించింది.ఏళ్ల తరబడి సాగుకు దూరమైన సీమ పొలాల్లో సిరులు పండాయి.రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనాలోచిత, అసమర్థ నిర్వాహకాలు మూలంగా సాగునీటి రంగం పూర్తిగా కుదేలు అయింది. నాలుగేళ్ల పాలనలో ఒక్కటంటే ఒక్కసాగు నీటి ప్రాజెక్టును కూడా పూర్తి చెయ్యలేకపోయింది జగన్ రెడ్డి ప్రభుత్వం. అయినా రాయలసీమ వెనుకబాటు తనంగురించి, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం గురించి మాట్లాడినవారు, ఉద్యమించిన వారులేరు. నాడు రాయల సీమ సాగునీటి ప్రాజెక్టుల పై మాట్లాడిన వారు, ఉద్యమించినవారు నేడు తమ నోళ్లకు తాళం వేసుకున్నారు. నాలుగేళ్లుగా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో పురోగతిలేదు. హంద్రీ-నీవా-సుజల స్రవంతి, గాలేరు-నగరి, వెలిగొండ, స్వర్ణముఖి, గుండ్రేవుల, గండికోట రిజ ర్వాయర్, వేదవతి ఎత్తిపోతల పథకం, ఆర్డీఎస్ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులు గాలిలో దీపాలు చేశారు.స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసం సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేశారు. రాయలసీమలో నాలుగేళ్లుగా ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తి చెయ్యని కారణంగా వ్యవసాయం గాలిలోదీప మై పనులులేక ప్రజలు వలస పోతున్నారు. ఈ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యం చెయ్యడానికి చంద్రబాబు ప్రాజెక్టుల బాట పట్టారు.

## భావితరాల స్ఫూర్తి ప్రదాత ఎన్టీఆర్ : టీ.డీ జనార్ధన్



**అమరావతి (చైతన్యరథం):** లక్షల్లో.. కోట్లలో ఎందరో పుడుతుంటారు.. మరెందరో చనిపోతుంటారు.. వారిలో కొందరు మాత్రమే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుంటారు.. వారిలో చరిత్ర సృష్టించే యుగపురుషుల్లో దివంగత ఎన్టీఆర్ ఒక్కరంటూ టీడీపీ సీనియర్ నేత టీ.డీ జనార్ధన్ పేర్కొన్నారు. తెలుగువారి అరాధ్య నటుడిగా, మహా పురుషుడిగా ఎన్టీఆర్ భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచిపోతారని అన్నారు. ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా జరగడం, ఆయన పట్ల ప్రజల హృదయాల్లో చెక్కు చెదరని అభిమానానికి నిదర్శనమన్నారు. అన్నగారి శత జయంతి వేడుకల్లో మా కమిటీ భాగస్వామి కావడం... ఎన్టీఆర్ ఉపన్యాసాలు, శాసన సభ ప్రసంగాలతో పాటు చారిత్రిక ప్రసంగాల పేరుతో ఇటీవల విడుదల చేసిన రెండు గ్రంథాలకు ప్రపంచ వ్యాప్తంగా మంచి ఆదరణ లభించిందన్నారు. తాము చేపట్టిన ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా, నిరాటంకంగా దేశ, విదేశాల్లో కొనసాగడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.

తమ ప్రయత్నాన్ని గుర్తిస్తూ ఇటీవల అమెరికా తానా సభలకు ఆహ్వానించారని, "శకపురుషుడు" ప్రత్యేక సంచికను అక్కడకు విచ్చేసిన ప్రముఖులకు బహుకరించామని అన్నారు. అదే సభలో మా కమిటీ రూపొందించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించడంతో ఆహుతులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఎన్టీఆర్ 100 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ లో ప్రతిష్టించాలనే మా సంకల్పానికి ఎన్ఆర్ఐలు అండగా ఉంటామని హామీ ఇవ్వడం మాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. అమెరికాలో కనెక్ట్ కట్, న్యూ జెర్సీ, అట్లాంటా, ఉత్తర కెర్లినా రాష్ట్రంలో డార్లెట్, డాలస్, లాస్ ఏంజిల్స్, కాలిఫోర్నియా, శత జయంతి వేడుకలు అక్కడి స్థానికులు అద్భుతంగా ఏర్పాటు చేశారని టీ.డీ జనార్ధన్ పేర్కొన్నారు.

## విదేశీ విద్య నిర్వీర్యం : బుచ్చిరామ్ ప్రసాద్



**అమరావతి, (చైతన్యరథం):** మోసపూరిత నిబంధనలతో విదేశీ విద్యను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చిరామ్ ప్రసాద్ ఆరోపించారు. ఆదివారం టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ "అంబేద్కర్ ఓవర్సీస్ విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు తొలగించి, జగనన్న విదేశీ విద్య అని పెట్టడం దళితులను వంచించడం కాదా? 2014-19 మధ్య ఎన్టీఆర్ విదేశీ విద్య కింద 4,923 మందిని పంపిస్తే.. వైసీపీ నాలుగేళ్లలో 40 మందిని కూడా పంపలేకపోవడం అసమర్థ పాలన కాదా?" అని నిలదీశారు.

## రాష్ట్రంలో అరాచక పాలన: ఎంపీ రామ్మోహన్ నాయుడు



**అమరావతి (చైతన్యరథం):** రాష్ట్రంలో అరాచక పాలన రాజ్య మేలుతోందని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మో హన్ నాయుడు అన్నారు. పంచాయతీలకు కేంద్ర ఆర్థిక సంఘం కేటాయించిన వేలకోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించి, పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసేందుకు సర్పంచ్‌లు చేపట్టిన 'చలో ఢిల్లీ' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఎంపీ తన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని, వ్యవస్థలను పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగబద్ధ వ్యవస్థలను కూ డా తన స్వంత రాజ్యాంగంతో నిర్వీర్యం చేస్తు న్నారని విమ ర్శించారు. అగస్టు 2వ తేదీన నిర్వహించనున్న సర్పంచ్‌ల చలో ఢిల్లీ కార్యక్ర మానికి మద్దతుగా ఉంటానని స్పష్టం చేశారు.

# జగన్ కుటుంబానికేమో పంచబక్ష పరమాన్నాలు



- అంగన్వాడీ సెంటర్ లలోని పిల్లలకు నాణ్యత లోపించిన ఆహారమా?
- మంత్రి ఉషశ్రీ చరణ్ ప్రజా దోపిడి మానుకుని అంగన్వాడీ కేంద్రాలపై దృష్టి పెట్టాలి
- టీడీపీ నేత ఆచంట సునీత మండిపాటు

అమరావతి (చైతన్యరథం): అంగన్వాడీ పిల్లల తిండిపై కూడా జగన్ తన ఫోటో వేసుకోవడమేంటని టీడీపీ అంగన్వాడీ, డ్వాక్రా సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ప్రశ్నించారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ... " నేడు జగన్ ప్రభుత్వం తన ప్రచార ఆర్భాటాన్ని పీక్‌కు తీసుకెళ్లింది. ప్రభుత్వ భవనాలకు వైసీపీ రంగులు వేయడం, ఆ రంగులు తీసేయడంతో వైసీపీ ప్రభుత్వ పాలన మొదలైంది. చివరకు అంగన్ వాడీ సెంటర్స్ లలోని సరుకులు, సరుకుల కిట్స్, బ్యాగులపై జగన్ తన ఫొటో వేసుకుని ప్రచార ఆర్భాటాన్ని చాటుకున్నారు. ఆయన ప్రచార ఆర్భాటాన్ని అంగన్ వాడీ సెంటర్స్ లకు వెళ్లి పరిశీలిస్తే తెలుస్తుంది. గత ప్రభుత్వ హయాంలో అంగన్ వాడీ సెంటర్స్ అంటే మనో వికాస కేంద్రాలుగా ఉండేవి. బడుగు, బలహీనవర్గాలకు చెందిన పేద బిడ్డలే అంగన్ వాడీ కేంద్రాలకు వస్తారు. వారికి అన్యాయం చేయడం పాపం. చంద్రబాబు హయాంలో అనేకమంది గర్భిణీలు, బాలింతలు, పేదవారికి పౌష్టిక ఆహారం అందించాలి, గర్భిణీలు ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనివ్వాలనే ఉద్దేశంతో ఐసీడీఎస్ ద్వారా వారికి నాణ్యమైన ఫుడ్ అందించేవారు. పిల్లలకు పౌష్టిక ఆహార లోపం లేకుండా చూసేవారు. మంచి ఆరోగ్యవంతమైన పిల్లలుగా ఉండాలనే ఉద్దేశంతో చంద్రబాబు ఐసీడిఎస్‌ని ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. జగన్ అధికారంలోకి రాకముందు చేసిన పాదయాత్రలో అంగన్ వాడీ సెంటర్ లను పునరుద్ధరిస్తామని చెప్పారు. ఖాళీగా ఉన్న అంగన్ వాడీ టీచర్ల, సూపర్ వైజర్ ల పోస్టులు భర్తీ చేస్తామన్నారు. తెలంగాణ కన్నా ఎక్కువగా అంగన్ వాడీ ఉద్యోగులకు జీతాలిస్తానని చెప్పారు. జగన్ అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలైనా ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. అంగన్వాడీ సెంటర్లు దయనీయపరిస్థితిలో ఉన్నాయి. జగన్ చిన్న పిల్లలకు మేన మామ కాదు.. కంస మామ అని నిరూపించుకున్నాడు. జగన్ ఒకసారి తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటికి వచ్చి అంగన్ వాడీ సెంటర్స్‌లను పరిశీలించాలి. అంగన్వాడీ కేంద్రాలు చాలా దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నాయి. రాష్ట్రంలో ఒక లక్షా 20 వేల మంది అంగన్ వాడీ వర్కర్స్ ఉన్నారు. వారికి ఆ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ తెలియదు. అంగన్ వాడీ వర్కర్ ఆత్మహత్య చేసుకున్నా ఆ శాఖ మంత్రి బయటికి రాదు. వైసీపీ నేతలు అంగన్వాడీ వర్కర్ ను వేధించి చంపినా స్పందించరు. అంగన్వాడీ పిల్లలు ఇబ్బంది పడ్డా పట్టించుకోరు. అంగన్ వాడీ వర్కర్లు జీతాలు పెంచాలని వేలాది మంది 'చలో విజయవాడ' కార్యక్రమం నిర్వహించినా, ధర్నా చేసినా ఆమె చెవికెక్కదు. కలెక్టరేట్ ముందు 36 గంటలపాటు అంగన్వాడీ ఉద్యోగులు దీక్ష చేసినా ఆ శాఖామంత్రిలో చలనంలేదు. ఆమెలో చలనం రావాలి, నిద్ర మేల్కొనాలి. ఉషశ్రీ చరణ్ తన ఇల్లు చక్కబెట్టుకోవడంలో, ల్యాండ్ కబ్జాలు చేసుకోవడంలో, ల్యాండ్ మాఫియా ద్వారా నాలుగు డబ్బులు వెనకేసుకోవడంలో చూపే శ్రద్ధ అంగన్వాడీ కేంద్రాల పట్ల చూపరు. పేదలకిచ్చే ఫుడ్ లో నాణ్యత లోపించినా జగన్ కు చీమ కుట్టినట్లు కూడా ఉండదు. ల్యాండ్, శాండ్, మైన్ ద్వారా జగన్ కోట్ల రూపాయలు దోచుకొని దాచుకోవడం జరిగింది. ఇది చాలక పేద పిల్లలకు ఇచ్చే పౌష్టిక అహార సరఫరా లో కూడా అవినీతి చాటుకున్నారు. జగన్ పంచబక్ష పరమాన్నాలు తింటే అంగన్వాడీ పిల్లలు నాణ్యత లేని ఫుడ్ తింటున్నారు. చంద్రబాబు నాయుడు తన హయాంలో బాలామృతం, గోరుముద్దలు అనే పథకాలు పెడితే.. జగన్ వాటిని తీసేసి తన ప్రచార ఆర్భాటాలకు వైఎస్ ఆర్ సంపూర్ణ పోషణ అనే పథకం పెట్టారు. ఇది ఉత్తుత్తి పథకం మాత్రమే." అని సునీత ధ్వజమెత్తారు.

**అపరిశుభ్రతకు నిలయాలు-అంగన్వాడీ కేంద్రాలు**

రాష్ట్రంలో అంగన్ వాడీ కేంద్రాలు గత ప్రభుత్వంలో మనో వికాస కేంద్రాలుగా ఉంటే.. నేడు ఎందుకు పనికిరాని కేంద్రాలుగా మారాయి. పలు అంగన్ వాడీ కేంద్రాలు శిథిలావస్థకు చేరి.. అపరిశుభ్రతకు నిలయంగా మారాయి. దాచుకోవడం, దోచుకోవడంలో ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ ప్రభుత్వానికి చిన్నారులకు అండగా నిలవడంలో ఎందుకు లేదు. అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యలు చెప్పుకునేందుకు అస్కారం లేకుండా చేసి వారికి మరింత అన్యాయం చేస్తున్నారు. అంగన్ వాడీ సిబ్బంది సమస్యలపై ఉద్యమం ఉధృతం చేస్తాం." అని ఆచంట సునీత హెచ్చరించారు.

**దేవుడి ప్రతిరూపాలనే పిల్లలకు పాచిపోయిన చిక్కీలు, పురుగులతో కూడిన అన్నం**

మర్కాపురం నియోజకవర్గం సీతానాగులారం అనే గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తే అక్కడ కనీసం పిల్లలకు ఫ్యాన్ కూడా లేని పరిస్థితి నెలకొంది. అక్కడ చిన్నారులకు కుళ్లిన కోడిగుడ్లు, పురుగులు పట్టిన బియ్యం, నాణ్యత లేని పౌష్టిహారాన్ని అందిస్తున్నారు. చిక్కీలు, అటుకులు చూస్తే మన పిల్లలకు మనమే ఇలాంటి పౌష్టిహారం ఇస్తున్నామా అని ప్రశ్నించుకోవాల్సి వస్తోంది. చిన్నారులు దేవుళ్లతో సమానం. సైకో పరిపాలనలో అందిస్తున్న పౌష్టిహారం ఎవరు తినే పరిస్థితి లేదు. గర్భిణీలు, చిన్నారులు అంగన్ వాడీ కేంద్రాల్లో పౌష్టిహారం తినలేని పరిస్థితిలో ఉన్నారు. బలమైన, పోషణ లేని ఆహారం అందించలేని అసమర్థ ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం. కేవలం రంగులు, బొమ్మలు వేసేందుకే ప్రభుత్వం పరిమితమైంది. ప్రస్తుత ప్రభుత్వంలో అంగన్ వాడీల్లో ఇస్తున్న చిన్నారులకు ఇచ్చే కోడిగుడ్లపై జగన్ ముద్ర వేసుకోవడం సిగ్గుచేటు. అంగన్ వాడీ కేంద్రాల పరిస్థితిపై చర్చకు సిద్ధం దమ్ముంటే మంత్రి, ప్రభుత్వ పెద్దలు చర్చకు సిద్ధమవ్వాలని సునీత సవాల్ చేశారు.

## జగన్ దంపతులను రక్షించడానికి అజయ కల్లాం అల్లకల్లోలం

- అధిష్టానం ఒత్తిడితో మట తప్పి..
  మడమ తిప్పి కోర్టుకెక్కడమా?
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



**అమరావతి (చైతన్యరథం):** జగన్ దంపతులను రక్షించడానికి అజయ కల్లాం దిగజారా ప్రవర్తిస్తున్నారని, వివేకా కేసులో అల్లకల్లోలమైన స్థితిలో అజయ కల్లాం ఉన్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య వ్యాఖ్యానించారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బాబాయ్ వివేకానందరెడ్డి హత్య కేసులో ప్రాసిక్యూషన్‌కు సపోర్టు చేయాల్సిన అబ్బాయి జగన్... ముద్దాయిలను కాపాడుతుండటం గర్హనీయమన్నారు. ఈ వ్యవహారంలో మాజీ ఐఏఎస్ ఉన్నతాధికారి, మాజీ చీఫ్ సెక్రటరి అజయ కల్లాం భాగస్వామి కావటం చాలా దారుణమని, ముఖ్యమంత్రి బాబాయ్ హత్య కేసులో రాష్ట్ర ప్రభుత్వం మొదటి నుండి హంతకులను రక్షించటం కోసం తాపత్రయపడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాసిక్యూషన్(సీబీఐ) కు సపోర్టు చేయడం లేదని, అటెండర్ మొదలుకొని చీఫ్ సెక్రటరి, కానిస్టేబుల్ నుంచి డీజీపీ, కార్యకర్త నుంచి ముఖ్యమంత్రి వరకు ముద్దాయిలను రక్షించే పనిలో ఉన్నారని రామయ్య మండిపడ్డారు. ప్రభుత్వం ముద్దాయిల పంచన చేరి, చెట్టాపట్టాలేసుకుని తిరగడం ఎంత వరకు సమంజసమన్నారు. హంతకులంటే మాకు ముద్దు, హంతకులను రక్షించడమే మా లక్ష్యం అన్నట్లుగా అధికార పార్టీ పెద్దలు వ్యవహరిస్తున్నారని, అజయ కల్లాం నుండి 161 సీఆర్ పీసీ కింద సాక్ష్యం నమోదు చేస్తే.. అది కోర్టులో చెల్లదని చీఫ్ సెక్రటరీగా పనిచేసిన అజయ కల్లాంకు తెలియదా? అని రామయ్య ప్రశ్నించారు. నా స్టేట్ మెంట్ దర్యాప్తులో పరిగణనలోకి తీసుకోవద్దని హైకోర్టుకు వెళ్లిన దాఖలాలు గతంలో ఎక్కడా లేవన్నారు. అజయ కల్లాం హైకోర్టుకు వెళ్లడం ఆయన ఇమేజ్ ను దెబ్బతీసిందని, కేసును తప్పుదోవ పట్టించడానికి, హంతకులకు సాయపడటానికి అజయ కల్లాం ఇలా చేశారనేది అందరికి అర్థమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముద్దాయిల తరపున ఉండదలచుకుంటే సీఆర్ పీసీని, ఇతర చట్టాలు మార్చండి. ముఖ్యమంత్రి జగన్ నిజాలు ఎందుకు చెప్పడంలేదు? ఆయన సీబీఐ దర్యాప్తు కావాలని హైకోర్టులో పిటిషన్ వేసి, తర్వాత ఎందుకు దాన్ని వెనక్కి తీసుకున్నారు? ఈ కేసులో దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదు, జగన్ ని, ఆయన శ్రీమతి భారతిరెడ్డిని, అవసరమైతే అజయ కల్లాం, ఓఎస్డీ తదితరులను కూడా మళ్లీ విచారణ చేయాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

# అధికారపార్టీ వివక్ష.. బోరుమన్న టీడీపీ కౌన్సిలర్

**తన చెప్పుతో తాను కొట్టుకొని నిరసన తెలిపిన కౌన్సిలర్ రామరాజు**

**నర్సీపట్నం పురపాలిక సర్వసభ్య సమావేశంలో టీడీపీ సభ్యుడి కన్నీటి పర్యంతం**

**అనూహ్య ఘటనపై చలించిపోయిన తోటి సభ్యులు**



**అనకాపల్లి (చైతన్యరథం):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం పురపాలిక సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. సుమారు 30 నెలలు గడిచినప్పటికీ తన సొంత వార్డులో తాగునీటి కుళాయి కూడా వేయించుకోలేని దుస్థితిలో ఉన్నానని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ రామరాజు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా సమావేశంలోనే చెప్పుతో తనకు తాను కొట్టుకొని నిరసన తెలిపారు. నర్సీపట్నం మున్సిపల్ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం సభ్యులు పలు అంశాలను లేవనెత్తారు. సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని తెలిపారు. దీనిలో భాగంగానే తన వార్డులో తాగునీటి సదుపాయం లేక ఇబ్బంది పడుతున్నా.. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తాను ఒక్క కుళాయి కూడా వేయించలేకపోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ రామరాజు తనకు తాను చెప్పుతో కొట్టుకొని కన్నీటి పర్యంతమయ్యాడు. ప్రజా సేవ చేయడానికి వచ్చానే తప్ప.. ఆస్తులు పోగేసుకోవడానికి కాదంటూ ఆవేదన వ్యక్తం చేయగా.. పలువురు మహిళా కౌన్సిలర్లు సైతం ఘటనపై చలించిపోయారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజకీయాలు చేస్తోందే తప్ప అభివృద్ధిపై ఏనాడు దృష్టి పెట్టడం లేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విస్మరించి విపక్షాలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. అటు గ్రామాల్లో సర్పంచులను, మరోవైపు పట్టణాల్లో వార్డు కౌన్సిలర్లను వేధిస్తోంది. టీడీపీ అభ్యర్థులు గెలిచిన చోట్ల సమస్యలను ఏళ్ల తరబడి పెండింగ్ పెడుతోంది. దీంతో విసిగిపోతున్న విపక్ష పార్టీల అభ్యర్థులు అటు ప్రజలకు నచ్చచెప్పలేక, ఇటు పాలక పక్షంతో రాజీపడలేక నలిగిపోతున్నారు.



ఈ నేపథ్యంలో నర్సీపట్నం టీడీపీ కౌన్సిలర్ ప్రజా సమస్యలు పరిష్కరించలేని నిస్సహాయ స్థితిలో తనను తాను శిక్షించుకున్న ఘటన ప్రభుత్వ ద్వంద్వ నీతికి అద్దం పడుతోంది.

## టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్ పునరుద్ధరిస్తాం

- కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్



జగ్గంపేట (చైతన్యరథం) : స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ ను ఈ సోమవారం గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నున్నం రాంబాబు బ్రదర్స్ అర్థిక సహాయంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నదానం నిర్వహించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని వచ్చిన తర్వాత పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ పునరుద్ధరిస్తామని అన్నారు. పేదల నోటి కాద అన్నం తీసేసిన ఈ ముఖ్యమంత్రి సైకో అనక మరి ఏమంటారు అని ఈ సైకో పోతేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మహిళా సంక్షేమం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు రైతులకు మేలు జరిగి రోడ్లకు మోక్షం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, నున్నం దుర్గారావు, పాండ్రంగి రాంబాబు, కొత్త నాగ పండు, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురంలో మహాశక్తి చైతన్య యాత్ర



రామచంద్రాపురం (చైతన్యరథం): భవిష్యత్ భరోసా పథకాల ను ప్రతి ఇంటికి చేరవేయా లని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మహాశక్తి చైతన్య యాత్ర కార్యక్రమం రామచంద్రపురం నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు రామచంద్రపురం పట్టణం 3వ వార్డు నందు జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు ప్రకటిం చిన మేనిఫెస్టోను కరపత్రాల ద్వారా ఇంటింటి ప్రచారం చేప ట్టారు. రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు యొక్క పాలన ఆవశ్య కతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గతెలుగు మహిళ అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, వంజరపు రాజేశ్వరి, బళ్లలక్ష్మి, కోనాల అనంతలక్ష్మి, పార్టీ నాయకులు మేడిశెట్టి సూర్యనారాయణ, వంపన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలలో వ్యక్తిగత మరుగుదొడ్లు ఏర్పాటు చేయండి

- బాబా ఫక్రుద్దీన్ వలి



అనంతపురం (చైతన్యరథం): గార్ల దిన్నె మండల కేంద్రం లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ స్కూలు యందు అదనంగా వ్యక్తిగత మరుగుదొడ్లు కొత్తగా ఏర్పాటు చేయాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కి జిల్లా టిడిపి మైనార్టీ కమిటీ అధికార ప్రతినిధి తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబా ఫక్రుద్దీన్ వలి మాట్లాడుతూ జిల్లాలోని గార్లదిన్నె మండల కేంద్రంలో ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ను సందర్శించ డమైనది. అక్కడ దాదాపుగా 500 మంది విద్యార్థులు విద్యను అభ్యసించుచున్నారు. అయితే విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా టాయిలెట్స్ లేవని తెలిసినది.

ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ మల్లికార్జునుడుని కలిసి విద్యార్థులకు తగ్గట్టుగా టాయిలెట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే జిల్లా మైనార్టీ అధికారులకు కూడా వినతిపత్రం అందజేసి, రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులకు వ్యక్తిగత మరుగుదొడ్లు ఏర్పాటుకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి, టాయిలెట్స్ ఏర్పాటుకు కృషి చేయాలని అధికారులను కోరడం జరిగింది. అలాగే జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది.

# ఓట్ల తొలగింపుపై అనంత కలెక్టర్‌కు పయ్యావుల కేశవ్ ఫిర్యాదు

- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఓటర్ జాబితా ప్రక్షాళన పేరుతో 7500 ఓట్లు తీసేయడం దారుణం

అనంతపురం (చైతన్యరథం): ఉరవకొండ నియోజకవర్గంలో.. ఓట్లు తొలగింపు జాబితాపై అనంతపురం జిల్లా కలెక్టర్ గౌతమికి టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఫిర్యాదు చేశారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత విశ్వేశ్వరరెడ్డి ఫిర్యాదుతో రెండు రోజుల్లో ఏడు వేల ఓట్ల తొలగింపుకు ఎలా అనుమతించారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంపై వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా నియోజకవర్గంలో బీఎల్ఏలు ఇంటింటి సర్వే చేపట్టకుండా పెద్దమొత్తంలో ఓట్లు తొలగింపుకు ఎలా అనుమతులు ఇచ్చారో అధికారులు చెప్పాలన్నారు. వైసీపీ నేతల ఒత్తిడితో ప్రభుత్వానికి కొంతమంది అధికారులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని కేశవ్ ఆరోపించారు. ఉరవకొండ నియోజకవర్గంలో 7500 ఓట్లను తొలగించాలని ఆఘమేఘాల మీద కమిటీ ఎందుకు వేయాల్సి వచ్చింది? అని ప్రశ్నించారు. ఓటర్ జాబితా ప్రక్షాళన పేరుతో మొదటి దశలో 6 వేల ఓట్లు తీసివేయడం దారుణమన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు బేఖాతర్ చేసే అధికారం జిల్లా కలెక్టర్లకు సైతం లేదని ఫామ్ 7 అప్లికేషన్‌లు రోజుకు 10కి మించి తీసుకునే వీలు లేకపోయినా అధికార పార్టీ నేతలు యథేచ్ఛగా ఓట్లు తొలగింపు చర్యలకు పాల్పడుతున్నారని కేశవ్ మండిపడ్డారు.



## గుడివాడ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సమస్యలే!

- పంట కాలువ పూడికతీతకు సొంత ఖర్చులతో ప్రొక్లేన్ ఏర్పాటు చేసిన వెనిగండ్ల రాము
- మెగా మెడికల్ క్యాంప్ ద్వారా మూడు వేల మందికి వైద్య సేవలు

గుడివాడ(చైతన్యరథం): గుడివాడ రూరల్ మండలం మోటూరులో టీడీపీ నేత వెనిగండ్ల రాము పర్యటించారు. రైతుల విజ్ఞప్తుల మేరకు పాలకోడు పంట కాలువ పూడికతీతకు సొంత ఖర్చులతో రాము ప్రొక్లేన్ ఏర్పాటు చేశారు. కష్టాల్లో ఉన్న తమను అధికారులు, ప్రభుత్వ పెద్దలు ఎవ్వరూ పట్టించు కోలేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. గుడివాడ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా సమస్యలే దర్శనమి స్తున్నాయన్నారు. పచ్చగా కళకళ్లాడాల్సిన పొలాలు చెరువులను తలపిస్తున్నాయన్నారు. వారం రోజులుగా చేలల్లో నీళ్ళు ఉన్న ఎవ్వరూ పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. పార్టీలకు అతీతంగా ఈ నెల 2న రైతుల సమస్యలపై ఆర్డీఓకు వినతి పత్రం ఇస్తామ న్నారు. అధికారులు స్పందించకుంటే రైతుల పక్షాన ఉద్యమం తప్పదని హెచ్చరించారు. గుడివాడలో డ్రైనేజీ వ్యవస్థను కాపాడుకోలేని స్థితిలో ప్రభుత్వ యంత్రాంగం ఉందన్నారు. సొంత ఖర్చులతో 30 కిలోమీటర్ల పైగానే కాలువల్లో, డ్రైన్లలో పూడికలు తీయించామన్నారు. ఐదు ప్రొక్లైన్లతో రైతులకు అవసరమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. 8 రోజులు గడిచినా రైతులు కష్టాలు పట్టించుకోలేని మొద్దు నిద్రలో ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. పంట నష్టం అంచనా వేసి రైతులకు పరిహారం చెల్లించాలని వెనిగండ్ల రాము డిమాండ్ చేశారు.

రాము అధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంపు

గుడివాడ నియోజకవర్గంలోని నందివాడ మండలంలో టీడీపీ నేత వెనిగండ్ల రాము ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు పిన్నమనేని వెంకటేశ్వరరావు, యెర్నేని సీతాదేవి, గుడివాడ నియోజక వర్గ టీడీపీ నేతలు పాల్గొన్నారు. 14 విభాగాల్లో పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజలకు మేలు చేయాలనే మెగా వైద్య శిబిరాలు నిర్వహి స్తున్నామని, పేద ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగస్వా మ్యం కావడం సంతోషంగా ఉందని వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో మరిన్ని శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆదివారం నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరంలో దాదాపు 3 వేల మందికి వైద్య సేవలు అందించడం జరిగిందని రాము వెల్లడించారు.





## ప్రజా సమస్యలపై మంగళగిరిలో టీడీపీ పోరాటం

- టిడ్కో గృహాసముదాయ వాసుల కష్టాలపై స్పందనలో ఫిర్యాదు

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి టిడ్కో గృహాసముదాయ ప్రాంతంలో నివాసాలకు ప్రక్కనే అక్రమ చెత్త డంపింగ్, జంతు కళేబరాలు, మెడికల్ వ్యర్థాల డంపింగ్‌ను వెంటనే నిలుపుదల చేయించాలని నిలుపుదల చేయించాలని పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రోజు స్పందనలో ఫిర్యాదు చేశారు. దుర్గంధం, కాలుష్యంతో స్థానికంగా నివాసం ఉంటున్న టిడ్కో గృహ సముదాయవాసులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దోమలు పెరిగి ప్రజలు పలు వ్యాధులకు గురవుతున్నారని, అలాగే టిడ్కో గృహ సముదాయ కూడలిలో స్పీడ్ బ్రేకర్లను వేయించాలని కోరారు. రాత్రి వేళల్లో కొందరు మైనర్ యువకులు బైక్ హారన్లు పెద్దఎత్తున ఉపయోగిస్తూ న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నారని దీనిపైన కూడా పలు



చర్యలు తీసుకోవాలని, టిడ్కో గృహ ఈశాన్య భాగాన ఉన్న చెరువు ప్రమాదభరితముగా మారిందన్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను సరిదిద్దాలని లేకుంటే, నివాసితులతో పోరాటానికి సిద్ధమవుతామని ఈ సందర్భంగా దామర్లరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అబ్దుల్ మజీద్, వాకా మాధవరావు, గోసాల రాఘువ, బూదాటి శ్రీనివాసరావు, చింత వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహాశక్తితో మహిళల భవిష్యత్తుకు టీడీపీ గ్యారంటీ

- కావలి నియోజకవర్గ టీడీపీ మహిళా నేతల ప్రచారం



కావలి (చైతన్యరథం): బోగోలు మండలం, జువ్వలదిన్నె పంచాయతీలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం మహాశక్తి మహిళలు మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. మహాశక్తి వాహనంలో బయలుదేరి ఇంటింటికి కరపత్రాలను పంచుతూ తెలుగుదేశం పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం అందరూ కలిసి మహిళలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.

చంద్రబాబు ప్రకటించినటువంటి మినీ మేనిఫెస్టోలో మహిళలకు ఉన్న సౌలభ్యాలను అందరికీ అర్థమయ్యేలా వివరించారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వైసిపి ప్రభుత్వమే కారణమంటూ మహిళ నేతలు తెలిపారు. మహిళలకు రక్షణ లేదంటూ మహిళ శక్తితో తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి, గోళ్ల అమర జ్యోతి, కొల్లూరు అశ్విని, కట్టమూరు శ్రీదేవి, రాపూరి రాధమ్మ మరియు జువ్వలదిన్నె గ్రామ పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు పులి కొండలరావు ఈ రవి సుబ్బారావు రాజు కొండయ్య కోటేశ్వరరావు వెంకటరమణ శ్రీను కుర్ర కొండయ్య కొండూరు పోలయ్య ఆతిన కొండలరావు మరియు అత్యధిక సంఖ్యలో గ్రామ మహిళలు ఉన్నారు.

# బీసీలను అవమానించిన వైసీపీపై భగ్గుమన్న టీడీపీ

- లోకేష్‌తో సమావేశమైన బీసీలను 'పెయిడ్ ఆర్టిస్టు' లన్న మోపిదేవి
- రాష్ట్రవ్యాప్తంగా సీఎం జగన్, వైసీపీ నేతల దిష్టిబొమ్మల దగ్ధం



అమరావతి (చైతన్యరథం): యువగళం పాదయాత్రలో భాగంగా జూలై 27వ తేదిన ఒంగోలులో నిర్వహించిన 'జయహో బీసీ' సభకు హాజరై తమ సమస్యలు నారా లోకేష్ దృష్టికి తీసుకొచ్చిన బాధితుల్ని వైసీపీ నేతలు పెయిడ్ ఆర్టిస్టులు అంటూ అవమానించడంపై రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ బీసీ నేతలు భగ్గుమన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి, వైసీపీ ఎంపీ మోపిదేవి వెంకటరమణ సహా పలువురు వైసీపీ నాయకుల తీరను ఎండగడుతూ... టీడీపీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం నాయకులు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చిత్రపటాలు/దిష్టి బొమ్మలను దగ్ధం చేసి తమ నిరసన గళాన్ని వినిపించారు. బీసీల అభ్యున్నతిని, అభివృద్ధిని గాలికి వదిలేసిన జగన్‌రెడ్డి.. ఇప్పుడు వారి ఆత్మాభిమానాన్ని కూడా దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నాడని కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జయహో బీసీ' సభలో జగన్‌రెడ్డి అరాచకానికి బలైపోయిన బాధితులు సమస్యలు చెప్పుకుంటే వారిని పెయిడ్ ఆర్టిస్టులు అంటూ వైసీపీ నేతలు అవమానించడాన్ని తప్పుబట్టారు. జగన్ రెడ్డి తక్షణమే బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ విజయవాడలోని ఎన్టీఆర్ సర్కిల్లో నిరసన చేపట్టారు. నాలుగేళ్లలో సుమారు 60 మంది బీసీ నేతల్ని హత్య చేశారని, వేలాది మందిపై తప్పుడు కేసులు పెట్టారని అన్నారు. ఇంత జరుగుతున్నా వైసీపీలోని బీసీ నేతలు కనీసం నోరెత్తిన పాపాన పోలేదన్నారు. పదవుల కోసం జగన్‌రెడ్డి ముందు సాగిలాపడుతున్న వైసీపీ నాయకులు... బాధితుల్ని పెయిడ్ ఆర్టిస్టులు అనడానికి సిగ్గుపడాలని ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి బీసీలకు చేసే అన్యాయాన్ని గడపగడపకూ తీసుకెళ్తామని, వైసీపీ అరాచక పాలనకు సమాధికడతామని కొల్లు రవీంద్ర శపథం చేశారు.





**గుంటూరులో నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై పోలీసుల దాడి**

రాష్ట్రంలో నాలుగేళ్లుగా జగన్మోహన్‌రెడ్డి బీసీల ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తున్నారని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జయహో బీసీ సభను పెయిడ్ ఆర్టిస్టులతో నిర్వహించారని వైసీపీ నేతలు వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం గుంటూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసే క్రమంలో పోలీసులకు టీడీపీ నేతల మధ్య తోపులాట జరిగింది. ఎస్సై నాగరాజు బీసీ నాయకులైన వేములకొండ శ్రీనివాస్, తాడిబోయిన చంద్రశేఖర్, బత్రాజు హనుమంత రాజులపై పిడి గుద్దులు గుద్ది బలవంతంగా స్టేషన్ కు తరలించారు.

బీసీలను పెయిడ్ ఆర్టిస్టులు అంటూ జగన్ రెడ్డి అవమానించడాన్ని నిరసించే వారిపై పోలీసులతో దాడులు చేయడం దుర్మార్గమని రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి వీరంకి వెంక ట గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు నిరసనలో పోలీసుల దాడిలో గాయపడిన బీసీ సెల్ ప్రతినిధిలైన సాధికార సమితి జోన్-4 ఇంఛార్జి తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్, గుంటూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్‌తో కలిసి పరామర్శించారు.





**కర్నూలు, అనంతపురంలో బీసీ నేతల పోరుబాట**

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తిలో సీఎం జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా జోనల్ 5 కోఆర్డినేటర్ ఎల్ఐసి నర్సింలు ఆధ్వర్యంలో సీఎం దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. అనంతపురం నియోజకవర్గ పట్టణంలో బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు అవల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నరసింహుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కర్నూల్ నంద్యాల ఉమ్మడిజిల్లా కర్నూల్ పట్టణంలో పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు, యాదవసాధికార కమిటీ రాష్ట్రకన్వీనర్ నాగేశ్వరావు యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టీడీపీ ఇన్ ఛార్జ్ ఎం.ఎం కొండయ్య ఆదేశానుసారం చీరాల గడియారం స్తంభం సెంటర్ పూలే విగ్రహం వద్ద బీసీ నేతలు నిరసన చేపట్టారు. నెల్లూరు బీసీ సెల్ అధ్యక్షుడు కప్పిర శ్రీనివాసుల ఆధ్వర్యంలో నెల్లూరు పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద టీడీపీ నేతలు నిరసన తెలుపుతూ జగన్ దిష్టిబొమ్మను తగలబెట్టారు.



**ఉభయగోదావరి జిల్లాల్లో సీఎం దిష్టిబొమ్మల దగ్ధం**

అమలాపురం పార్లమెంటు పరిధిలో బీసీసెల్ అధ్యక్షుడు వాద్రేవు వీరబాబు ఆధ్వర్యంలో ముమ్మిడివరం నియోజకవర్గం తాళ్ళరేవు మండల తాహశిల్దార్ కార్యాలయం వద్ద వైసీపీ నాయకుల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కర్నేని గౌరునాయుడు అధ్యక్షతన నిర్వహించిన నిరసనలో జగన్ చిత్రపటానికి నిప్పు అంటించారు. ఏలూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస చక్రవర్తి, ఏలూరు జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యిప్పిలి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏలూరులో నిరసన చేపట్టారు. బీసీల ఆత్మగౌరాన్ని అవహేళన చేస్తున్న జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో బీసీలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

**బీసీల కన్నీటి ఆవేదనకు పెయిడ్ ముద్ర వేయడం దారుణం**

**- తిరుపతిలో టిడిపి నేతల ఆందోళన**



రాష్ట్రంలో బీసీలు పడుతున్న బాధలు అన్నీ ఇన్ని కావని తమ బాధను యువగలం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారికి బాధితులు చెప్పుకుంటే వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా వైసిపి రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ అవాకులు చవాకులు మాట్లాడటం దారుణమని బీసీల కన్నీళ్లు పెయిడ్ ఆర్టిస్టులను తలపిస్తున్నాయా అని టిడిపి తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం ప్రశ్నించారు. వైసీపీ ఎంపీ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ కమిటీ పిలుపుమేరకు సోమవారం తిరుపతిలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మోపిదేవి వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ తిరపతి పార్లమెంట్ టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు రుద్రకోటి సదాశివం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ ఎంపీ మోపిదేవి తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు

## అకాల వర్షాలకి నష్టపోయిన రైతాంగాని తక్షణమే ఆదుకోవాలి

- కృష్ణా జిల్లా కలెక్టర్‌ను కోరిన టీడీపీ నాయకులు



మచిలీపట్నం (చైతన్యరథం): అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందజేయాలని, డ్రైనేజీల్లో పూడిక తీయు విషయం గురించి కృష్ణాజిల్లా కలెక్టర్ వారికి వినతి పత్రం అందజేసి తక్షణమే రైతు సమస్యలను పరిష్కరించాలని కృష్ణాజిల్లా తెదేపా నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర , రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య, పెడన ఇంచార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్, పామర్రు ఇంఛార్జి కుమార్ రాజా ,రాష్ట్ర కార్యదర్శి బచ్చుల బోసు, కృష్ణాజిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, పాల్గొని రైతు సమస్యలపై కలెక్టర్ వారికి వినతి పత్రం అందజేశారు.

## బీసీల ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తున్న జగన్ రెడ్డి : బీసీ నాయకులు



అమలాపురం, (చైతన్యరథం) : జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం అంబేద్కర్ కోనసీమ జిల్లా, ముమ్మిడివరం నియోజకవర్గం, తాళ్లరేవులో పార్లమెంట్ బిసి విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. అనంతరం జగన్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసారు. బిసి నాయకులు మాట్లాడుతూ ఈ నెల 27 వ తారీకున యువగళం పాదయాత్ర లో భాగంగా ఒంగోలులో జరిగిన బిసి సభలో ఈ జగన్ రెడ్డి ప్రభుత్వంలో బిసిలపై జరుగుతున్న దమన ఖాండకు బలైపోయిన బాధిత కుటుంబాలు ఆవేదనను లోకేష్ బాబుకు వినిపిస్తుంటే, అది చుసిన ప్రతీ ఒక్కరి మనసు ఎంతో ఆవేదనతో తల్లడిల్లిపోయింది అని, అటువంటి హృదయ విధారక ఘటనను చూసిన వీక్షకులు సైతం చలించి పోయారు అని, కానీ వైకాపా నాయకులు మాత్రం ఆ బాధితులను పెయిడ్ ఆర్టిస్టులు అనడం దుర్మార్గం అని, బాధిత కుటుంబాల కడుపుకోత మీకు కట్టు కథలుగా కనిపిస్తున్నాయి అని అనడం దారుణం అని, ఇప్పటికైనా వైసీపీ బిసి మంత్రులు కళ్ళు తెరిచి బాధితులకు, వారి కుటుంబాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఈ జగన్ ప్రభుత్వం బిసిలను అన్ని విధాలా అణచివేయాలని చూస్తుంది. కచ్చితంగా వచ్చే 2024 ఎన్నికలలో ఈ కోనసీమలోని ఏడు నియోజకవర్గాలు గెలిచి, మీ వైసీపీ పార్టీ పతనానికి నాంది పలుకుతామని అన్నారు. సైకో పోవాలి - సైకిల్ రావాలి అని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో బిసి విభాగం రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గం, మండలం నాయకులు, సాధికార కమిటీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాశక్తి మేనిఫెస్టోతో మహిళలకు సంక్షేమం

- యర్రంపాలెం మహాశక్తి చైతన్య రథయాత్రలో జ్యోతుల నెహ్రూ



గండేపల్లి (చైతన్యరథం) : యర్రంపాలెం గ్రామంలో టిడిపి మహాశక్తి చైతన్య రథయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పాల్గొని మహిళలతో కలిసి మహాశక్తి మేనిఫెస్టో కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వం లో నాయకులు జేబులు కళ కళలాడుతున్నాయి తప్ప ప్రజల జేబులకు చిల్లులు పడుతున్నాయని జ్యోతుల నెహ్రూ అన్నారు. వైసిపి ప్రభుత్వం మహిళలకు చేస్తున్న అన్యాయాన్ని సరి చేసేందుకు చంద్రబాబు టిడిపి మేనిఫెస్టోలో మహాశక్తి పథకం మహిళల ఉజ్వల భవిష్యత్తుకు దామోదపడుతుందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే చంద్రబాబు అమలు చేయనున్న మహాశక్తి మేనిఫెస్టో మహిళలకు ఎంతగానో తోడ్పడుతుందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, పాలకుర్తి ఆదినారాయణ, కొత్త కొండబాబు, దాపర్తి సీతారామయ్య, కుంచే రామకృష్ణ, బొల్లాంరెడ్డి రామకృష్ణ, దొండా శ్రీను బాబు, ముత్యాల భాస్కరరావు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీతోనే ప్రజల 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

- వేమూరు నియోజకవర్గంలో మహాశక్తి చైతన్యయాత్రను ప్రారంభించిన నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): టీడీపీతోనే భవిష్యత్‌కు గ్యారంటీ అని, (మినీ మేనిఫెస్టో) ప్రోగ్రాం లో భాగంగా "మహాశక్తి చైతన్య యాత్ర" వేమూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మాజీ మంత్రి నక్కా ఆనందబాబు జెండా ఊపి ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ వేమూరు నియోజకవర్గం ఆధ్వర్యంలో, వేమూరు నియోజకవర్గం తెలుగుమహిళా అనుబంధ విభాగ మహిళలు గ్రామ, మండల పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ (మహాశక్తి) కార్యక్రమంలో మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ.. టీడిపి మహానాడులో నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ (మహాశక్తి) లో భాగంగా "తల్లికివందనం" పథకం ద్వారా మీ ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికీ ఏడాదికి రూ.15,000 లు అందిస్తాము.18 ఏళ్ళు నిండిన స్త్రీకి " ఆడబిడ్డనిధి " కింద నెలకు 1500 రూపాయలను నేరుగా వారిఖాతాల్లో జమ చేస్తా ము. "దీపం" పథకం ద్వారా ప్రతి కుటుంబా నికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తాము."ఉచిత బస్సు ప్రయాణం " పథకం ద్వారా మహిళలందరికీ టికెట్టులేని ప్రయాణ సౌకర్యం కలిగిస్తాము. మహిళలకు "మహాశక్తి" ప్రచార కార్యక్రమంలో భాగంగా వేమూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో ఇంటింటికి వెళ్ళి "మహాశక్తి" పథకాల ద్వారా ప్రతి మహిళలకు కలుగుతున్న లబ్ధిని వివరిస్తూ, రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని దిశా నిర్దేశం చేశారు.

## అక్రమ రవాణాలతో ప్రజాధనాన్ని కొల్లగొడుతున్న జగన్ ప్రభుత్వం : గొల్ల నరసింహయాదవ్



తిరుపతి (చైతన్యరథం): ఇసుక అక్రమ రవాణానే కాదు, ఎర్రచందనం, గంజాయి, భూగర్భగనులు అక్రమమైనింగ్‌తో ప్రజాధనాన్ని కొల్లగొడుతున్న జగన్ రెడ్డి ప్రభుత్వం పతనం తప్పదని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు గొల్లనరసింహయాదవ్ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భూగర్భజలాలు అడుగంటి పోయి త్రాగునీటికి సైతం కటకటలాడుతున్న ప్రజలబాధలను ఏకరువు పెట్టి వైసిపి నాయకులు ముఖ్యంగా ఆప్రాంత ఎమ్మెల్యే అండతో ధనార్జనే లక్ష్యంగా ప్రజల ప్రాణాలనుసైతం బలిగొంటున్న ఈ దుర్మార్గపు రాక్షస ప్రభుత్వం అతి త్వరలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. పోలీసులు సైతం చోద్యం చూస్తున్నారే తప్ప రాజ్యాంగ పరిధిలో విధులను నిర్వహించలేదని వాపోయారు. ఈ అక్రమాలను, అన్యాయాలను, అరికట్టాలని ప్రజల మానప్రాణాలను కాపాడాలని హితవు పలికారు. ఇసుక త్రవ్వక అక్రమ రవాణా పై అమరణ దీక్ష చేస్తున్న టిడిపి చంద్రగిరి ఇన్ చార్జ్ నానికి సంఘీభావంగా తెలిపారు.

## వైసీపీ నుండి టీడీపీలోకి చేరిక



కొత్తపేట (చైతన్యరథం): ఆలమూరు మండలం మడికి గ్రామం మల్లవానితోటకు చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన పలువురు నిన్న రాత్రి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,కొత్తపేట నియోజకవర్గం టిడిపి బండారు సత్యానందారావు కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ పెరుగుతుందని అది చూసి ఓర్వలేక ఓటమి భయంతో ఎమ్మెల్యే నాపై నిరాధారమైన, అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. మీరు ఎన్ని నిరాధార ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని,అభివృద్ధి,సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలుకున్న ప్రజానీకం కొత్తపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు సిద్దంగా వున్నారని సత్యానందరావు అన్నారు.నాపై నమ్మకంతో పార్టీలో చేరిన చెల్లుబోయిన శ్రీనివాస్,చెల్లుబోయిన విజయ్,కాండ్రేగుల విజయ్,పిల్లి ప్రసాద్,చెల్లుబోయిన సత్తిబాబు, చెల్లుబోయిన సతీష్,చొల్లంగి గోవిందులకు సముచితమైన స్థానం కల్పిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ద్రోహిగా జగన్ చరిత్రలో మిగిలిపోతాడు

- కాకినాడలో 'సగరుల ఆత్మీయ' సమావేశం
- బీసీలపై కపట ప్రేమ జగన్ చూపిస్తున్నాడని జంపన వీర శ్రీనివాస్ ఆగ్రహం
- బీసీలంతా ఐక్యంగా ఉండాలి మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు



కాకినాడ (చైతన్యరథం) : సగరులను గుర్తించి రాజకీయంగా, ఆర్థికంగా ప్రోత్సహించింది చంద్రబాబునేనని, మరలా ఆయన్ని ముఖ్యమంత్రి చేసుకోవడమే మన ధ్యేయమని తెదేపా సగర సాధికార రాష్ట్ర అధ్యక్షులు జంపన వీర శ్రీనివాస్ అన్నారు. కాకినాడ టౌన్‌లో జిల్లా సాధికార కన్వీనర్ గుర్రం సుబ్బారావు ఏర్పాటుచేసిన "సగరుల ఆత్మీయ సమావేశం" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఈ చేతకాని జగన్ పాలనపై, సగర కుల స్థితిగతులపై జంపన వీర శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జంపన వీర శ్రీనివాస్ మాట్లాడుతూ.. సగర కులాన్ని రాజకీయంగా, ఆర్థికంగా ఆదుకుంది నారా చంద్రబాబు నాయుడుని, ఆనాడు సగర కార్పొరేషన్‌కి కోటానుకోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని, భగీరథ జయంతి వేడుకలు రాష్ట్ర పండుగగా జరపాలని జీఓ ఇచ్చినది కూడా చంద్రబాబుని, ఈ జగన్ ప్రభుత్వం ఏర్పడిన 4 సంవత్సరాలలో సగరులకు ఒరిగిందేమీ లేదని, ఒక సగరులనే కాదు మన తోటి బీసీ కులాలన్నింటినీ అన్ని రంగాల్లో అణచివేస్తూ, బీసీలకు ఏదో చేస్తున్నట్లు మనపై కపట ప్రేమ చూపిస్తున్నాడని, ఈ జగన్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి 27 మంది బీసీ సోదరులు అతి దారుణంగా హత్య గావింపబడ్డారని, స్థానిక సంస్థల్లో 34% గా ఉన్న బీసీ రిజర్వేషన్ 24% తగ్గించి బీసీలు రాజకీయంగా 16,800 పదవులు కోల్పోయేలాగా ఈ జగన్ చేశాడని, పేరుకి 56 కార్పొరేషన్లు పెట్టానని గొప్పగా చెప్పుకునే జగన్ ఏ ఒక్క కార్పొరేషన్ ద్వారానైనా రాష్ట్రంలో ఒక్క లోనైనా ఇచ్చాడా అని, రాష్ట్ర చరిత్రలో జగన్మోహన్ రెడ్డి బీసీల ద్రోహిగా మిగిలిపోతాడని, రాబోయే రోజుల్లో మనందరం కలిసికట్టుగా పనిచేస్తూ చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా అసెంబ్లీలో కూర్చోబెట్టే బాధ్యత మన బీసీలందరం తీసుకుందామని జంపన వీర శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా కాకినాడ మాజీ ఎమ్మెల్యే, కాకినాడ ఇంచార్జ్ వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బీసీలంతా ఐక్యంగా ఉండి తోటి కులస్తులతో సోదర భావం అని పెంచుకుంటూ తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని నారా చంద్ర బాబు నాయుడుని ముఖ్య మంత్రి చేయటమే బీసీల ధ్యేయమని, సగరులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ - 2కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాసరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పైలా సాంబశివరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర బీసీ సగర సాధికారిక సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజ్జెల గణేష్, రాష్ట్ర బీసీ సగరసాధికారిత సభ్యులు ముల్కి సూరిబాబు, నియోజవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ఒమ్మి బాలా జీ,సగర సాధికారిక పార్లమెంటు సభ్యులు, సగర పెద్దలు, టీడీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌కు సంఘీభావం తెలిపిన మన్నవమోహనకృష్ణ

- ప్రత్యేక శుభాకాంక్షలు అందజేత



దర్శి /గుంటూరు (చైతన్యరథం): యువ గళం పాదయాత్ర ప్రకాశం జిల్లాలో విజయవంతంగా పూర్తి చేసుకొని నేడు ఉమ్మడి గుంటూరు జిల్లాలో అడుగు పెట్ట బోతున్న సందర్భంగా సోమవారం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ కలిసి తన సంఘీభావం తెలియజేశారు. పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగుతోందని, అడుగడుగునా ప్రజలు హారతులు పట్టీ లోకేష్ కు ఘన స్వాగతం పలుకుతున్నారని మోహనకృష్ణ అన్నారు. ఒక్క అడుగుతో మొదలైన యువగళం పాదయాత్ర... ఈరోజు లక్షల మంది అడుగులు తోడు కావడంతో వైసీపీకి ఓటమి భయం పట్టుకుందని అన్నారు. లోకేష్‌కు వస్తున్న ఇంతటి ఆదరణను చూసి వైసీపీ ఓర్చుకోలేక అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోందని, ఏకంగా పోలీసులే రంగంలోకి దిగి పాదయాత్రలో కనీసం మాట్లాడేందుకు కూడా మైక్ ఇవ్వ కుండా అడ్డుకుంటున్నారంటే లోకేష్ ఏ పరిస్థితుల్లో పాద యాత్ర చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పోలీసులే.. లోకేష్‌పైన ఐదారు కేసులు పెట్టడం గమ నార్హమని, అయినా సరే ఎక్కడా వెనక్కి తగ్గకుండా లోకేష్ కొనసాగుతున్న యువగళం పాదయాత్రలో తాను పాలుపంచు కోవడం సంతోషంగా ఉందని మోహనకృష్ణ వ్యాఖ్యానించారు.

## బీసీలపై పోలీసులతో దాడులు చేయిస్తున్న జగన్ రెడ్డి

- మండిపడ్డ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి



అమరావతి (చైతన్యరథం): బీసీలను పెయిడ్ ఆర్టిస్టులు అంటూ జగన్ రెడ్డి అవమానించడాన్ని నిరసించే వారిపై పోలీసులతో దాడులు చేయడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.గుంటూరు నిరసన కార్యక్రమంలో పోలీసుల దాడిలో గాయపడిన తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, సాధికార సమితి జోన్-4 ఇంఛార్జి తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్‌ను ఆస్పత్రిలోగుంటూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ తో కలిసి వెళ్లి పరామర్శించారు. యువగళం పాదయాత్రలో భాగంగా నిర్వహించిన 'జయహో బీసీ' సభకు వచ్చి తమకు జరిగిన అన్యాయాన్ని నారా లోకేశ్‌కు చెప్పినందుకు అమర్నాథ్ గౌడ్, కర్నూలు అత్యాచార బాధితురాలి కుటుంబం, నందం సుబ్బయ్య భార్య, తోట చంద్రయ్య కుమారుడిని వైసీపీ నేతలు పెయిడ్ ఆర్టిస్టులు అంటూ అవమానించారు. దాడి చేసిన వారిని, హత్యలు చేసిన వారిని కాపాడుతున్న జగన్ రెడ్డి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసిన వారిని పెయిడ్ ఆర్టిస్టులు అంటారా? జగన్ ముఠా బీసీల ఆత్మాభిమానాన్ని కించపరచడాన్ని ప్రశ్నిస్తూ నిరసన తెలిపిన పోలీసులు దాడి చేయడం దుర్మార్గం. ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తాం అనేలా పోలీసులతో దాడులు చేయించడానికి జగన్ రెడ్డికి సిగ్గుందా? ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉందనే విషయాన్ని జగన్ రెడ్డి తెలుసుకోవాలి. అధికారం ఉంది కదా అని అడ్డగోలుగా వ్యవహరిస్తే.. చట్టం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి బీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంజం రాఘవేంద్ర రాష్ట్ర బిట్రాజు సాధికార కన్వీనర్ అంజనేయరాజు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి ఇనకొల్లు భగత్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో రైతుల నీటి యాజమాన్యం అభినందనీయం

- కాలిఫోర్నియా రాష్ట్రంలో ఎన్నారై రైతులు సాగు చేస్తున్న ఉద్యానవన పంటలు, నీటి యాజమాన్యాన్ని పరిశీలించిన 'ఆళ్ళ'



అమెరికా /కృష్ణా జిల్లా (చైతన్యరథం): అమెరికా దేశంలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో మదేరా కౌంటీ, మెర్సెడ్ కౌంటీ, కేరన్ కౌంటీ తదితర జిల్లాల్లో కృష్ణాజిల్లా చల్లపల్లి గ్రామానికి చెందిన తొట్టెంపూడి నాగేశ్వరరావు మరియు వారి మిత్రబృందం "యాగ్రిగ్రో ఫార్మింగ్" సంస్థను ఏర్పాటు చేసి పూర్తిస్థాయి యాంత్రికరణ పద్ధతి లో సాగు చేస్తున్న బాదం,పిస్తా,అంజీర తదితర ఉద్యానవన పంటలు మరియు టమోటా కూరకాయ పంటను పండిస్తూ వాటికి అందజే స్తున్న నీటి యాజమాన్య పద్ధతిని తన అమెరికా పర్యటనలో భాగంగా సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు గత రెండు రోజులుగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ.. ఈ పంటలకు ఇక్కడ రైతులు మన రాష్ట్రంలో 1997 లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజకీయాలకు అతీతంగా భారత దేశంలో మొట్ట మొదటి సారిగా ఏర్పాటు చేసిన నీటి సంఘాల వ్యవస్థ మాదిరిగా ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం వాటర్ డిస్టిక్ ద్వారా ఇచ్చే నీటిని సాగునీటి వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేసుకొని అందరు ఐక్యమత్యంగా ఉండి నీటి వృధాను అరికట్టి నీటి యాజమాన్యాన్ని సరైన పద్ధతిలో నిర్వహిస్తున్నారని వాటర్ డిస్టిక్ట్ ఇచ్చే నీటిని మొదట నిల్వ చెరువుల్లో నింపి అక్కడ నుంచి 200 హార్స్ పవర్ హై స్పీడ్ మోటార్ తో జెట్ ఇరిగేషన్ ద్వారా ఒక్కొక్క యూనిట్ 300 ఎకరాలకు ఒకేసారి నీరు వెళ్లేలాగా సమర్థవంతంగా నిర్వహించటం అద్భుతంగా ఉందని తెలిపారు. ఇక్కడ రైతులు చేస్తున్న నీటి యాజమాన్యాన్ని మన రాష్ట్రంలో ఆయిల్ పామ్,మామిడి,అరటి కొబ్బరి లాంటి తదితర ఉద్యానవన పంటల్లో ఈ విధానం అనుసరించినట్లయితే నీటి వృధాను అరికట్టి రైతులకు మరింత ఆదాయం రావడానికి ఎంతో ఆస్కారం ఉంటుందని తెలియజేశారు. ఎంతో సమర్థ వంతంగా ఉద్యానవన పంటలు సాగు చేస్తున్న కృష్ణా జిల్లా ఎన్నారై రైతు తొట్టెంపూడి నాగేశ్వరరావుకు అభినందనలు తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ లోని మెట్ట ప్రాంతాల్లో ఈ విధానాన్ని సాగు చేయడానికి రైతులకు సాంకేతిక సలహాలు,సూచనలు ఆన్ లైన్ ద్వారా ఇవ్వాలని ఆయనను కోరారు.

## వైసీపీ పాలనలో కార్మికులకు తప్పని కష్టాలు

- విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు టీఎన్ టీయూసీ సంఘీభావ ర్యాలీ



విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్మికులకు కష్టాలు తప్పడం లేదని, 900ల రోజులుగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాల మద్దతు పోరాడుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనీసం చీమకుట్టినట్లు అయినా లేకపోవడం దుర్మార్గమని టీఎన్ టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం విశాఖ పార్లమెంట్ టీఎన్ టీయూసీ అధ్యక్షుడు నక్క లక్ష్మణరావు అధ్వర్యంలో విశాఖ జిల్లాలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరసన ర్యాలీకి ఆయన సంఘీభావం తెలిపి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘు రామరాజు మాట్లాడుతూ... రాష్ట్రానికే మణిహారమైన స్టీల్ ప్లాంట్‌ను కేంద్రం అమ్మకానికి పెట్టాలని చూస్తుంటే లక్ష కుటుంబాలు భవిష్యత్ అగమ్య గోచరం అవుతున్నాయని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకునేందుకు టీడీపీ గతంలోనే ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందన్నారు. 25 మంది ఎంపీలను ఇస్తే రాష్ట్రానికి ప్రత్యేకహోదా తీస్తానని ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి.... స్టీల్ ప్లాంట్ విషయంలో ప్రధానిని ఎందుకు ప్రశ్నించడం లేదో చెప్పాలన్నారు. గంగవరం పోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాటాను అతి తక్కువ ధరకు అమ్మి నిర్వాసితులను నట్టేట ముంచారని రఘురామరాజు ధ్వజమెత్తారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వకుండా పీఎఫ్, ఈఎస్ఐల చెల్లించకుండా ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునర్దరించి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ టియూసీ జోన్ -1 కో ఆర్డినేటర్ లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమైన చర్య

- ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



డోన్ (చైతన్యరథం): బేతంచెర్ల నగర పంచాయతీ 5 వార్డు నందు మండల కన్వీనర్ ఉన్నం ఎల్లా నాగయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి అధ్యక్షతన "భవిష్యత్తు కు గ్యారెంటీ" మహాశక్తి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పాల్గొన్నారు. వారు ప్రజలతో మాట్లాడుతూ...వైసిపి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక పాలనను ఎండగడుతున్న ఈనాడు, ఈటీవీ లు కక్ష్య సాధింపు చర్యలో భాగంగా మార్గదర్శి చిట్ ఫండ్ మీద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వేధింపు చర్యలకు పాల్పడుతున్నారని, మార్గదర్శి చిట్ ఫండ్ మేనేజ్మెంట్, పద్మవిభూషణ్ రామోజీరావు పైన సీఐడీ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు.

## నాడు - నేడు పనుల పేరుతో ఎమ్మెల్యే కిలారి దోపిడి

- పొన్నూరు ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన టీడీపీ నేత ధూళిపాళ్ళ

పొన్నూరు (చైతన్యరథం): నాడు నేడు పనుల పేరుతో ఎమ్మెల్యే కిలారి రోశయ్య అతని అనుచరులు భారీగా దోపిడికి పాల్పడ్డారని, నాడు నేడు పనులలో చోటుచేసుకున్న కుంభకోణంపై విచారణ చేపట్టాలని టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ డిమాండ్ చేశారు. సోమవారం పొన్నూరు పట్టణంలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి జరుగుతున్న నాడు నేడు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం విలే కరుల సమావేశంలో నరేంద్ర కుమార్ మాట్లాడు తూ... వైసీపీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య ఆయన అనుచరులు దోచుకోవడానికి మాత్రమే నాడు నేడు పనులు ఉన్నాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీరామ హైస్కూల్లో పనులు పరిశీలిస్తే గోరాతి ఘోరంగా ఉన్నాయని మరమ్మత్తుల కోసం రూ.28 లక్షలు ఖర్చు చేసినట్లు రికార్డులు చూపిస్తున్నాయని, కానీ వాస్తవంగా పాత



మరుగుదొడ్లకు రంగులు వేయటం, గ్రానైట్ ఫ్లోరింగ్ రిపేర్ పేర్లతో డబ్బులు దేశారని అన్నారు. పనులలో నాణ్యత కరువైందని, భవనాలపై చెట్లు మొలిచి అస్తవ్యస్తంగా ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. నిదుబ్రోలు కొండముది రోడ్లో గల హైస్కూల్లో రూ. 18 లక్షలు రిపేర్ల కోసం ఖర్చు చేశారు. ఈ పాఠశాలకు రెండు దశల్లో 62 లక్షలు విడుదల అయ్యాయి. మూడు తరగతి గదుల స్థానంలో రెండు తరగతి గదులు మాత్రమే నిర్మించారు. మంచినీటి ట్యాంకును కూడా లోపల ఏర్పాటు చేసి విద్యార్థులకు అందుబాటులో లేకుండా చేశారు. విద్యార్థులు వినియోగించుకునే టాయిలెట్స్ మరి గోరాతి ఘోరంగా ఉన్నాయి. విద్యార్థులకు ఇచ్చిన విద్యా కానుక కిట్లు సక్రమంగా పంపిణీ కాలేదు. 180 మంది విద్యార్థుల్లో 100 మందికి బూట్లు సరఫరా కాలేదు మరియు పుస్తకాలు విద్యార్థులందరికీ పూర్తిస్థాయిలో పంపిణీ చేయలేదన్నారు. బైజూస్ సంస్థ కు వేల కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం... ఇప్పుడు ఆ సంస్థ ఆర్థిక కష్టాల్లో మునిగిపోయిందన్నారు. మార్కెట్లో ఉన్న ధరలకంటే అధిక ధరలతో పనులు చేపట్టారని, జగన్ మార్క్ దోపిడీకి నాడు నేడు పనులు నిదర్శనమని ధూళిపాళ్ళ ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వర రావు, పొన్నూరు పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్ మరియు బండ్లమూడి బాబురావు, పొన్నూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎద్దు సోంబాబు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బందారు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 3న ఆత్మకూరుకు అధినేత చంద్రబాబు

- చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ నేతల బృందం
- ఈ ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామన్న మాజీ మంత్రి పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): రాయలసీమ ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించే కార్యక్రమంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఈనెల 3న అత్మకూరుకు రానున్నట్లు మాజీ మంత్రి పరిటాల సునీత ఇతర టీడీపీ నాయకులు తెలిపారు. చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన రవి యాదవ్, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు, పార్థసారథి ఇతర ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించారు. అత్మకూరు మండల కేంద్రానికి సమీపంలోని సింగనగుట్ట దగ్గర పరిటాల రవీంద్ర సాగునీటి పథకం పనులను పరిశీలించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు రిజర్వాయర్ వరకు కాలువ పనులు చేపట్టి.. ఈ ప్రభుత్వంలో ఆ పనులను ఆపేసిన వైనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీతతో పాటు ఇతర టీడీపీ నాయకులు మాట్లాడుతూ రాయలసీమ ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా చంద్రబాబు ఈ నెల 3వ తేదీన పరిటాల రవీంద్ర సాగునీటి పథకం 2వ లిఫ్ట్ మరియు కాలువ పనులను పరిశీలిస్తారన్నారు. అనంతరం ఆత్మకూరు మండల కేంద్రంలోని సెంటర్‌లో రైతులను, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. ముఖ్యంగా గత నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చేశారని కనీసం ఒక రూపాయి నిధులు కూడా భూములిచ్చిన రైతులకు పరిహారంకోసం కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలు ప్రాజెక్టుకు నీరు వస్తాయన్న ఆశతో ఎదురుచూస్తున్నారని కానీ ప్రజలను దారుణంగా మోసం చేశారన్నారు. ప్రాజెక్టును పూర్తి చేసి నీరు చేస్తామని ఆర్భాటంగా సీఎం జగన్ చెప్పారని స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కూడా దీనిపై ప్రగల్భాలు పలికారని ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. అబద్ధాలు చెబుతూ కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వీటన్నింటిని ప్రజలకు వివరించడానికి చంద్రబాబు క్షేత్రస్థాయి పర్యటనకు వస్తున్నారని అన్నారు.

## మున్సిపల్ అక్రమాలపై చర్యలు తీసుకోండి

- స్పందనలో కలెక్టర్ కోరిన అమలాపురం టిడిపి నాయకులు



అమలాపురం (చైతన్యరథం): మున్సిపాలి టీలో జరుగుతున్న వివిధ అక్రమాలపై ఇటీవల వార్తాపత్రికలో కథనాలు వస్తున్నా యని వాటిపై చర్యలు తీసుకోవాలంటూ అమలాపురం టిడిపి నాయకులు జిల్లా కలెక్టర్ శుక్లాకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు మాట్లాడుతూ 70 మంది బోగస్ లబ్ధిదారులను టీడ్కో ఇళ్లకు ఎంపిక చేయటం విడ్డూరంగా ఉందన్నారు. వీటిపై సమగ్ర దర్యాప్తు జరగాలని ఆయన కోరారు. అమలాపురం మున్సిపల్ కమిషనర్ ఈ ఎంపికలో కీలకపాత్ర వహించారని అతనిపై చర్యలు తీసుకోవాలని ఆనందరావు కోరారు. రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు మాట్లాడుతూ.. స్మశాన రోడ్లో జరిగిన అక్రమాలు పై సాక్షాత్తు ఆ పార్టీ ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ రావు బయట పెట్టారని దానిపై కూడా దర్యాప్తు చేసి నిగ్గు తేల్చాలని కలెక్టర్ ను కోరామన్నారు. ఇంకా మున్సిపాలిటీలో పలు అవక తవ్వ కలు ఉన్నాయని వాటిపై తమ కౌన్సిలర్లు నిరంతరం పోరాటం చేస్తారని రమణ బాబు అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ, నాయకులు కర్రి రామస్వామి, కౌన్సిలర్లు అబ్బిరెడ్డి చంటి, బొర్రా చిట్టిబాబు, చిక్కాల రాం బాబు, మాజీ కౌన్సిలర్ బత్తుల ప్రసాద్, వల వల శివరావు, పెదిరెడ్డి నాయుడు, గంధం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు లేకుండానే..

# మార్గదర్శిపై కేసు పెట్టడం జగన్ పైశాచికత్వం

- చిట్ పాడిన తక్షణమే డబ్బు చెల్లించే సామర్థ్యం మార్గదర్శికి ఉంది
- పల్నాడులో యువగళం జన ప్రభంజనం సృష్టించబోతుంది : ప్రత్తిపాటి



వినుకొండ (చైతన్యరథం) :మార్గదర్శిది 60 ఏళ్లుగా మచ్చలేని చరిత్ర అని, చందాదారుల నుంచి ఒక్క ఫిర్యాదు కూడా లేకపోయినా మార్గదర్శిపై కేసులు పెట్టి వేధించడం అన్యాయమని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ప్రభుత్వ అవినీతిని, తప్పులను ఈనాడు, ఈటీవీ ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారనే రామోజీ రావుపై కక్షసాధింపులకు పాల్పడుతున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. వినుకొండ నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర ఏర్పాట్లను పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ అంజనేయులుతో కలిసి ప్రత్తిపాటి పరిశీలించారు. బహిరంగ సభ జరగనున్న శివయ్య స్తూపం సెంటర్‌తో పాటు రూట్‌మ్యాప్‌ను ప్రత్తిపాటి పరిశీలించారు. యువగళం పాదయాత్రకు జనసమీకరణపై తెదేపా నాయకులతో సమీక్షించి దిశానిర్దేశం చేశారు. అనంతరం వినుకొండలోని జీవీ నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ పల్నాడులో యువగళం జన ప్రభంజనం సృష్టించబోతుందని తెలిపారు. రేపు ఉదయం 8 గం.కు ప్రకాశం జిల్లా కెల్లంపల్లి నుంచి పల్నాడు జిల్లా ముప్పరాజువారిపాలెంలోకి లోకేశ్‌బాబు యువగళం ప్రవేశిస్తుందని అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా నేతలతో పాటు వేలాదిమంది కార్యకర్తలతో లోకేశ్‌కు ఘన స్వాగతం పలుకుతామని ప్రత్తిపాటి వివరించారు. మార్గదర్శి సంస్థతో పాటు రామోజీరావుపై ప్రభుత్వ కక్షసాధింపు చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. ఎలాంటి ఆధారాలు, ఫిర్యాదు లేకపోయినా రామోజీ రావుపై కేసు పెట్టారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిర్యాదు లేకుండానే కేసు పెట్టడం వైసీపీ పైశాచికత్వం అన్నారు.

చిట్ పాడిన తక్షణమే డబ్బు చెల్లించే సామర్థ్యం రామోజీరావుకు ఉందని.. మార్గదర్శిపై దుష్ప్రచారానికి సాక్షి పత్రికలో ప్రకటనలు ఇచ్చి ప్రజా సొమ్మును వృథా చేస్తున్నారని వ్యాఖ్యానించారు. దేశంలో అత్యంత విశ్వసనీయత ఉన్న కంపెనీల్లో మార్గదర్శి ఒకటని అన్నారు. రామోజీరావును ఏ విధంగా వేధింపు లకు గురిచేస్తున్నారో ప్రపంచంలోని తెలుగు ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. మార్గదర్శిపై ఫిర్యాదు చేయాలని ఖాతాదారులపై ఒత్తిడి తేవడం దుర్మార్గమైన చర్యగా ప్రత్తిపాటి అభివర్ణించారు. మార్గదర్శిపై కక్షసాధించు కోవాలనే దుర్బుద్ధి స్పష్టంగా కనిపిస్తోందని.. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి సీఐడీని వినియోగి స్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ తప్పులు చేస్తున్న అధికారులు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారని ప్రత్తిపాటి హెచ్చరించారు. ఇప్పటికైనా విశ్వస నీయత కలిగిన మార్గదర్శి, నారాయణ విద్యా సంస్థలపై అరాచకాలకు, అక్రమ కేసులకు, తప్పుడు రాతలకు స్వస్తి పలకాలని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు.

# ఓటు హక్కు మన బాధ్యత : కోవెలమూడి రవీంద్ర

- గుంటూరులో నూతన ఓటరు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసిన టీడీపీ నేత
- ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచన



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పోరాట ఫలితమే కేంద్ర ఎన్నికల సంఘం నెల రోజు పాటు ఓటర్ల జాబితాపై సమగ్ర సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర వ్యాఖ్యానించారు. సోమవారం గుంటూరు నగరంలోని సాయిబాబా రోడ్ లో రవీంద్ర ఆధ్వర్యంలో నూతన ఓటరు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఓటు హక్కు మన బాధ్యత అని... ఓటు హక్కుతోనే మన భవిష్యత్తుని నిర్ణయిం చుకునే అవకాశం ఉంటుందని కోవెలమూడి పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మరో నెలరోజుల పాటు ఓటర్ల జాబితాపై బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వచ్చి ఓటర్ పరిశీలన చేపడతారని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు విధిగా ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నమోదు కేంద్రం దృష్టికి తీసుకురావాలని ప్రజలకు రవీంద్ర విజ్ఞప్తి చేశారు.

**ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా బీఎల్ ఏలు వినియోగించుకోవాలి**: వచ్చే ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలని ప్రయత్నాలు చేస్తున్న జగన్‌రెడ్డి ఆలోచనను తిప్పికొట్టాలని, అందుకు ఎన్నికల సంఘం ఆదేశించిన ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా బీఎల్ ఏలు వినియోగించుకోవాలని నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి కోరారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో క్లస్టర్ ఇన్ ఛార్జ్‌ల సమావేశం నిర్వహించారు. ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియలో గుర్తించిన దొంగ ఓట్లని అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని తొలగించేందుకు కృషి చేయాలని సూచించారు. టీడీపీ తరుపున నియమించిన బిఎల్‌ఏలు అధికారులతో కలిసి ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియలో తప్పక పాల్గొనే విదంగా చూడాలని, ఆ బాధ్యత క్లస్టర్ ఇంచార్జి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని రాజేష్, కొమ్మినేని కోటేశ్వరావు, ఈరంటి వరప్రసాద్, కనపర్తి శ్రీనివాసరావు, కసుకుర్తి హనుమంతరావు, జమ్ముల వీరాంజనేయులు, మానం శ్రీనివాస్, శింగంశెట్టి వీరయ్య, పాకలపాటి శ్రీకాంత్, పోపూరి నరేంద్ర, తల్లమ్ శేఖర్,కన్నసాని బాజీ, వెంకట సాయి, ఓర్సు శ్రీను, తదితర నాయకులు పాల్గొన్నారు.

# గుంటూరులో బీసీ నేతలపై పోలీసుల దాడి

- జయహో బీసీ సభపై వైసీపీ నేతల అనుచిత వ్యాఖ్యలను ఖండించిన టీడీపీ నేతలు



గుంటూరు (చైతన్యరథం) : రాష్ట్రంలో నాలుగేళ్లుగా జగన్మోహన్‌రెడ్డి బీసీల ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తున్నారని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జయహో బీసీ సభను పెయిడ్ ఆర్టిస్టులతో నిర్వహించారని వైసీపీ నేతలు వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం గుంటూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసే క్రమంలో పోలీసులకు టీడీపీ నేతల మధ్య తోపులాట జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు బీసీ నాయకులైన వేములకొండ శ్రీనివాస్, తాడిబోయిన చంద్రశేఖర్, బట్రాజు హనుమంత రాజులపై పిడి గుద్దులు గుద్దుతూ కార్యక్రమాన్ని భగ్నం చేసే ప్రయత్నం చేశారు. పోలీసుల తీరుకు నిరసనగా శంకర్ విలాస్ సెంటర్ మీదుగా ర్యాలీగా లాడ్జి సెంటర్ చేరుకుని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ... యువగళం' పాద యాత్రలో భాగంగా ఇటీవల ఒంగోలులో నిర్వహించిన 'జయహో బీసీ' సభకు హాజరైన అధికార పార్టీ బాధితులు నారా లోకేశ్‌కు తమ సమస్యలు చెప్పుకున్నారని, వారిని ఉద్దేశించి పెయిడ్ ఆర్టిస్టులు అంటూ ఎంపీ మోపిదేవి వెంకటరమణ సహా పలువురు వైసీపీ నాయకులు అవమానించడం బాధాకరమన్నారు. అధికార పార్టీ నేతల కారణంగా హత్యకు గురై కుటుంబం రోడ్డున పడి ఆవేదన చెందుతుంటే వారికి నారా లోకేష్ యువగళం పాదయాత్ర వేదికగా అండగా నిలిచారని అన్నారు. తండ్రిని కోల్పోయి బిడ్డలు, పసుపు కుంకుమలు కోల్పోయి ఆవేదనతో ఉన్న ఆడబిడ్డలకు అన్నగా, తమ్ముడిగా నేను తోడుగా ఉన్నానంటూ లోకేష్ భరోసా కల్పిస్తుంటే వైసీపీ నేతలు చూసి ఓర్చుకోలేకు న్నారని అన్నారు. బీసీలపై జగన్ రెడ్డి... చేయించిన ప్రతీదాడికి బదులు తీర్చుకుంటామని, మీ అరాచక విధానాలకు, అకృత్యాలకు చెల్లు చీటీ పలకడంతో పాటు, వైసీపీ పాలనను పాతిపెట్టేది బీసీలే అని తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మల శేషయ్య, మల్లెల ఈశ్వరరావు, దూళిపాళ్ల యేసు బాబు, తుమ్మేటి మురళి, మేకపోతుల సోమశేఖర్, దాసరి రావణ్, బీసీ విభాగం జిల్లా ఉపాధ్యక్షులు చాగంటి పూర్ణచంద్రరావు, గుంటూరు జిల్లా బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శులు వంగర ఏడు కొండలు, గట్టి శ్రీనివాస్, తెనాలి నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు గిరి గణేష్, జిల్లా బీసీ విభాగం కార్యదర్శిలు గొడుగు శంకర్, సూరే శ్రీనివాసరావు, జిల్లా విశ్వబ్రాహ్మణ సాధికార కన్వీనర్ జంపని నాగేశ్వరరావు, వేంపాటి విజయలక్ష్మి, రాచకొండ లక్ష్మయ్య, కలిచేటి హనుమంతరావు, ఇంకొల్లు భగత్, గుమ్మ బాబు, బీసి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్..

- రెండు ప్రధాన నగరాలతో కనెక్టవిటీ
- వందేమాతరం రైళ్లను మూడు వెర్షన్లలో ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం
- మోదీ సర్కార్ బిగ్ ప్లాన్



న్యూఢిల్లీ : భారత్ కలల ప్రాజెక్ట్ బుల్లెట్ రైళ్లను కూడా పరుగులు పెట్టించేందుకు కేంద్రప్రభుత్వం ప్రణాళికలను రచించింది. దీనిలో భాగంగా హైదరాబాద్‌కు సైతం బుల్లెట్ రైలు పరుగులు తీయనుంది.. హైదరాబాద్, ముంబై, బెంగళూరు నగరాల కనెక్టవిటీతో బుల్లెట్ రైలు పరుగులు తీయనుంది. హైస్పీడ్ రైలు నెట్‌వర్క్ అభివృద్ధికి ముంబై-హైదరాబాద్‌తో సహా ఏడు సంభావ్య మార్గాలను జాతీయ రైలు ప్రణాళిక (ఎన్ఆర్‌పి) సూచనలు చేసిందని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో వెల్లడించారు.

**వివరాల ప్రకారం..** నరేంద్ర మోదీ ప్రభుత్వం రవాణా రంగంలో పెనుమార్పులు తీసుకు వచ్చింది. ఈ మేరకు రైల్వేలో వందే భారత్ రైళ్లను సైతం ప్రవేశపెట్టింది. ఈ వందేభారత్ రైళ్లను త్వరలో మూడు వెర్షన్లలో ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇదే క్రమంలో ఎన్ఆర్‌పీ ముంబై - హైదరాబాద్ మధ్య 709 కి.మీ విస్తరించి ఉన్న బుల్లెట్ రైలు నెట్‌వర్క్‌ను సూచనలు చేసింది. దీనిని 2051 నాటికి పూర్తి చేయడానికి ఉద్దేశించిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్.. రెండు రాష్ట్రాల మధ్య అతుకులు లేని కనెక్టివిటీ కోసం భవిష్యత్తులో ఊహించిన డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని, ఈ ప్రముఖ వాణిజ్య నగరాల మధ్య బలమైన నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం ఈ ప్రతిపాదన లక్ష్యమని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

సాధ్యాసాధ్యాల అధ్యయనం భూ పరీక్ష, ఆస్తి, భూ సేకరణ అవసరాలతో సహా పలు అంశాలను కలిగి ఉంటుంది. వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక తయారీ తర్వాత దీని గురించి మరింత క్లారిటీ వస్తుందని ఇండియన్ రైల్వేస్ లోని ఓ అధికారి తెలిపారు. ఎన్ఆర్‌పీలోని హై-స్పీడ్ రైలు మాస్టర్ ప్లాన్ ప్రకారం.. 2041 నాటికి హైదరాబాద్ - బెంగళూరుకు బుల్లెట్ రైలు కనెక్టివిటీని పొందుతుందని అంచనా వేశారు. అయితే చెన్నై నుంచి మైసూరు మీదుగా బెంగళూరును కలిపే నెట్‌వర్క్ 2051 కోసం పరిశీలనలో ఉంది.

ఈ చొరవతో పాటు, ప్రభుత్వం ప్రస్తుతం జపాన్ ప్రభుత్వం నుంచి సాంకేతిక నైపుణ్యం, ఆర్థిక సహకారంతో ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైలు ప్రాజెక్టును చేపట్టింది. హై-స్పీడ్ రైలు కారిడార్‌లో గుర్తించిన ఏడు రైలు నెట్‌వర్క్‌లు ఢిల్లీ-వారణాసి, ఢిల్లీ-అహ్మదాబాద్, ఢిల్లీ-అమృతసర్, ముంబై-నాగ్‌పూర్, చెన్నై-మైసూరు, వారణాసి-హౌరా వంటి ముఖ్యమైన మార్గాలను కలిగి ఉన్నాయి. హై-స్పీడ్ రైలు కారిడార్‌ల అభివృద్ధి దేశంలో ప్రయాణాన్ని విప్లవాత్మకంగా మారుస్తుంది. ఇది వేగవంతమైన, సమర్థవంతమైన రవాణా కొత్త శకానికి నాంది పలకనుంది.

## టమాటా లోడ్‌తో వెళ్తున్న ట్రక్ మాయం

- కర్ణాటక నుంచి జైపూర్‌కు రూ.20 లక్షల టమాటాలతో బయలుదేరిన ట్రక్
- పోలీసులకు ఫిర్యాదు చేసిన వ్యాపారులు



కర్ణాటక : కోలార్ ఏపీఎంసీ యార్డ్ నుండి రాజస్థాన్‌లోని జైపూర్‌కు రూ.20 లక్షల విలువైన టమాటా లోడ్‌తో వెళ్తోన్న ట్రక్ కనిపించకుండా పోయింది. ఈ మేరకు ట్రక్కు యజమానులు కోలార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ట్రక్కు శనివారం రాత్రి జైపూర్ చేరుకోవాల్సినప్పటికీ, అక్కడకు వెళ్లలేదు. డ్రైవర్ సెల్ ఫోన్ స్విచ్చాఫ్ వస్తోంది. ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యాన్ని సంప్రదించేందుకు చేసిన ప్రయత్నాలూ విఫలమయ్యాయి. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం... కోలార్‌లో ఉన్న ఎస్వీటీ ట్రేడర్స్ యజమాని మునిరెడ్డి దుకాణం నుండి 11 టన్నుల టమాటా లోడుతో ట్రక్కు జైపూర్‌కు బయలుదేరింది. శనివారం రాత్రి లారీ మధ్యప్రదేశ్‌లోని భోపాల్ టోల్ గేట్ దాటినట్లు మునిరెడ్డికి డ్రైవర్ సమాచారం ఇచ్చాడు. అదివారం ఉదయం ట్రక్కు ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు ఫోన్ చేయగా, నెంబర్ అందుబాటులో లేదని వచ్చింది. ట్రక్కు క్లీనర్ వద్ద మొబైల్ ఫోన్ లేదు. లారీకి అమర్చిన జీపీఎస్ ట్రాకర్ లొకేషన్ నుండి కూడా ఎలాంటి సమాచారం లేదు. దీంతో మునిరెడ్డి పోలీసులను ఆశ్రయించాడు. ట్రక్కు కోలార్ నుండి సుమారు 1,600 కి.మీ దూరం ప్రయాణించిన తర్వాత జాడ లేకుండా పోయింది. వాహనం ప్రమాదానికి గురైందా? ట్రక్కును హైజాక్ చేసి, దొంగిలించారా? మొబైల్ నెట్ వర్క్ సరిగ్గా లేకపోవడం వల్ల ఫోన్ కలవడం లేదా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ట్రక్కు కనిపించకుండా పోవడంపై వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. టమాటా ధరలు అత్యధికంగా పలుకుతున్న ఈ సమయంలో ఆ ట్రక్కులో రూ.20 లక్షలకు పైగా టమాటా ఉండటం విశేషం.

## చిన్నారుల అక్రమ రవాణాలో యూపీ టాప్



న్యూఢిల్లీ: దేశంలో చిన్నారుల అక్రమ రవాణాలో ఉత్తరప్రదేశ్, బిహార్, ఆంధ్రప్రదేశ్ మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. కోవిడ్ తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో చిన్నారుల అక్రమ రవాణా కేసుల్లో 68 శాతం పెరుగుదల నమోదైంది. 2016-22 సంవత్సరాల మధ్య గణాంకాల ఆధారంగా ప్రభుత్వేతర సంస్థ నిర్వహించిన అధ్యయనంలో తేలింది. జిల్లా వారీగా చూస్తే.. దేశంలోనే అత్యధికంగా జైపూర్ సిటీలో అత్యధికంగా చైల్డ్ ట్రాఫికింగ్ కేసులు నమోద వుతున్నాయి. టాప్ నాలుగు జిల్లాల్లో దేశ రాజధాని ఢిల్లీ ఉండటం గమనార్హం.

## లాలూ ప్రసాద్ కుటుంబ ఆస్తుల సీజ్



అమరావతి (చైతన్యరథం): భూములకు ఉద్యోగాల కుంభకోణ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్ జేడి) అధినేత, కేంద్ర మాజీ రైల్వేశాఖ మంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కు చెందిన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారంనాడు జప్తు చేసింది. న్యూ ఫ్రండ్ కాలనీలోని రెసిడెన్షియల్ హౌస్‌తో పాటు లాలూ కుటుంబానికి చెందిన రూ.6 కోట్ల ఆస్తులను ఈడీ సీజ్ చేసింది.లాలూ ప్రసాద్ యాదవ్ కేంద్ర రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ఆయన, ఆయన కుటుంబ సభ్యులు బీహార్‌లో విలువైన భూములు తీసుకుని రైల్వేలో ఉద్యోగాలు ఇచ్చారనే ఆరోపణలపై సీబీఐ, ఈడీ ప్రస్తుతం విచారణ జరుపుతున్నాయి. ఈ వ్యవహారంలో కోట్లాది రూపాయల కుంభకోణం చేటుచేసుకుందని దర్యాప్తు సంస్థల అభియోగంగా ఉంది. యూపీఏ ప్రభుత్వం 2009లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కుంభకోణం వెలుగుచూసింది. దీంతో రైల్వే మంత్రి పదవిని లాలూ కోల్పోయారు. అప్పటి రైల్వే మంత్రి మమతా బెనర్జీ ఈ కుంభకోణంపై సీబీఐ విచారణకు ఆదేశించారు.

## వామ్మో.. బ్యాగ్‌లో ఇన్ని కొండచిలువలా..

- లగేజ్ బ్యాగ్ చూడగానే డౌట్ పడ్డ అధికారులు..
- వెంటనే తనిఖీ చేయగా

**తమిళనాడు :** ఈ మధ్య విమానాశ్రయాల్లో గంజాయి, డ్రగ్స్ లాంటివి తరలించడం విపరీతంగా పెరుగుతున్న సంగతి తెలిసిందే. విదేశాల నుంచి ఇండియాను తీసుకురావడం, ఆ తర్వాత పోలీసులకు పట్టుబడటం లాంటివి దేశంలోని ఉన్న చాలా విమానాశ్రయాల్లో చోటు చేసుకుంటున్నాయి. ఎంతమందిని అరెస్టు చేసిన కూడా ఇంకా అలాంటి అక్రమ రవాణాలు చేయ డం మాత్రం ఆగడం లేదు. అలాగే బంగారాన్ని కూడా అక్రమ రవాణా చేస్తున్న ఘటనలు చాలానే జరుగుతున్నాయి. అధికారుల కంట పడకుండా నిందితులు ఎక్కడెక్కడో బంగారం పేస్టులను దాచి విదేశాల నుంచి ఇండియన్ ఎయిర్‌పోర్టులకు వస్తుంటారు. అయినప్పటికీ చాలామంది నిందితులను అధికారులు చాకచక్యంగా పట్టుకుంటారు. మరో విషయం ఏంటంటే ఈ మధ్యన పాములు కూడా అక్రమంగా తరలిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. అయితే తాజాగా ఓ ప్రయాణికుడు తనతో పాటు 47 కొండ చిలువలను తీసుకురావడం అందరినీ ఆశ్చర్య పరిచింది. ఈ ఘటన తమిళనాడులోని తిరుచ్చి అనే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో జరిగింది.

వివరాల్లోకివెళ్తే.. మలేషియాలోని కౌలాలంపూర్‌కు చెందిన మహమ్మద్ మొయిదీన్ అనే వ్యక్తి భారత్‌కు వచ్చాడు. అయితే అతడు తనతో పాటు ఏకంగా 47 కొండ చిలువలను తీసుకొచ్చాడు. అంతేకాదు రెండు బల్లులను కూడా తీసుకొచ్చాడు. అతను ప్రయాణిస్తున్న విమానం తమిళనాడులో ల్యాండ్ అయ్యింది. ఆ తర్వాత కస్టమ్స్ అధికారులు అతని బ్యాగ్‌లను చూసి అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే అతని వద్ద ఉన్న లగేజీలను తనిఖీ చేశారు. దీంతో అధికారులు అతని బ్యాగ్‌లో 47 కొండ చిలువలను చూసి ఒక్కసారిగా అవాక్కయ్యారు. అందులో వివిధ రకాల జాతులకు చెందిన కొండ చిలువలు ఉన్నట్లు గుర్తించారు.

అయితే ఆ నిందితుడు ఈ కొండ చిలువలను రంధ్రాలు ఉన్నటువంటి పెట్టెల్లో వాటి ని తీసుకొచ్చాడు. కస్టమ్స్ అధికారుల సమాచారం మేరకు పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత అతనిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అలాగే అక్కడికి ఫారెస్టు అధికారులు కూడా చేరుకున్నారు. అక్రమంగా తీసుకొచ్చిన ఆ 47 కొండచిలువలను తిరిగి మలేషియాకు పంపించే ఏర్పాట్లు చేయనున్నారు.





## రాష్ట్రంలో కళ్లకలక కలవరం



అమరావతి : రాష్ట్రంలో కళ్లకలక (మద్రాస్ ఐ వైరస్) జబ్బు కలకలం సృష్టిస్తోంది. ఆస్పత్రుల్లో ఈ జబ్బు బాధితులతో కిటకిటలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు ముందు జాగ్రత్తలు పాటిం చాలని ఆరోగ్యశాఖ మార్గదర్శ కాలను విడుదల చేసింది. కంజక్టివైటిస్ అని పిలిచే మద్రాస్-ఐ, లేదా కంటి వైరస్ వ్యాధులు ఎంతో చికాకు కలిగిస్తాయి. వాతావరణంలో తేమ అధికంగా ఉండటం, లేదా చలి వాతావ రణంలో పుట్టుకు వచ్చే వైరస్‌లు కంటిపై ప్రభావం చూపిస్తాయి. దీనికి తోడు నగరంలో విపరీతమైన రద్దీలో నలుగురైదుగురు బాధితులు సంచరించినా వైరస్ సులభంగా ఇతరులకు వ్యాపిస్తోంది. కొన్నిరోజులుగా వానలు, తడి వాతావరణం వైరస్‌కు దోహదం చేసింది. కేసులు రోజురోజుకు హెచ్చుమీరుతున్నందున జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్యశాఖ హెచ్చరించింది.

**ముందుజాగ్రత్త చర్యలు**

స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఆరోగ్యవంతమైన వ్యక్తి వైరస్ సోకిన వ్యక్తి కంటిని నేరుగా చూడరాదు, బాధితులకు దూరంగా ఉండాలి.

వైరస్ సోకిన వ్యక్తి వినియోగించిన టవల్, ఇతరవస్తువులను వాడరాదు

అప్పుడప్పుడు సబ్బు నీటితో చేతులు శుభ్రం చేసుకోవాలి

వైరస్ సోకిన వ్యక్తులకు జలుబు, జ్వరం, దగ్గు ఉంటే తక్షణం చికిత్స తీసుకోవాలి

**కళ్లకలక లక్షణాలు**

కళ్లు ఎర్రగా మారడం, నీరుకారడం

కంటి నొప్పి - వెలుతురు చూడలేకపోవడం దృష్టి మందగించడం

కంటి రెండురెప్పలు వాచిపోయి ఉబ్బెత్తుగా మారడం

**వైద్యులను సంప్రదించండి**

బాధితులు వెంటనే వైద్యున్ని సంప్రదించాలి

స్వచ్ఛమైన నీటితో కళ్లను శుభ్రం చేసుకోవాలి

పౌష్టికాహారం తీసుకోవాలి. వీలైనంతగా ఇంట్లో విశ్రాంతిగా ఉండాలి

యువగళానికి మద్దతుగా...

# ఖతార్‌లో ఎన్ఆర్ఐ టీడీపీ నేతల సమావేశం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



ఖతార్ (చైతన్యరథం): నారా లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర 2000 కి.మీ దిగ్విజయంగా పూర్తి చేసిన సందర్భంగా ఎన్ ఆర్ ఐ టీడీపీ ఖతార్ కార్యవర్గ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో భారీ మద్దతు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ హాజరయ్యారు. పార్టీ వ్యవస్థపక అధ్యక్షులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... "యువగళం మనగళం, యువగళం ప్రభంజనం" సభాప్రాంగణ అలంకరణ ఎంతగానో ఆకట్టుకొందని, పార్టీ తోరణాలు, జెండాలతోపాటు, యువనాయకులు నారా లోకేష్, అధినాయకులు నారా చంద్రబాబు, అన్న ఎన్టీఆర్ గారి నిలువెత్తు ఫ్లెక్సీలు మరియు కటౌట్లు తో సభాప్రాంగణం పసుపు మయంగా, పండుగ వాతావరణాన్ని తలపించిందని కొనియాడారు. తెలుదేశం పార్టీ ఆవిర్భావం, దివంగతనేత, తెలుగువారి ఆరాధ్యదైవం, అన్న ఎన్టీఆర్ పార్టీ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత నుంచి అన్నివర్గాలకు తెలుగుదేశం పార్టీ అండదండలుగా నిలిచి, బడుగు బలహీన వర్గాలకు ఏవిధంగా చేదోడు వాదోడుగా నిలిచిందో, వారికి రాజ్యాధికారం ఎలా కట్టబెట్టిందో, అన్ని వర్గాలకు సమాజిక న్యాయం చేస్తూవస్తోందో శ్రోతలకు చక్కగా వివరించారని కొనియాడారు. ఈసమావేశం విజయవంతం చేయుటలో కీలక భూమిక పోషించిన, ఖతార్ శాఖ అధ్యక్షులు, గొట్టిపాటి రమణయ్య, ఉపాధ్యక్షులు మద్దిపోటి నరేష్, జనరల్ సెక్రటరీ పొనుగుమాటి రవి, జీసీసీ కౌన్సిల్ మెంబెర్ మల్లిరెడ్డి సత్యనారాయణ, కోశాధికారి విక్రమ్ సుఖవాసి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గోవర్ధన్ రెడ్డి, ప్రోగ్రాం ఆర్గనైజర్ దాసరి రమేష్, కమిటీ సభ్యులు, సింగరాజు సంతోష్, మాగులూరి రవీంద్ర, యరమంచిలి శాంతయ్య, బొడ్డు రామారావు లను ప్రతేకంగా అభినందించారు.

# అమెరికాలో మళ్లీ కొవిడ్ ముప్పు



న్యూయార్క్: యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో తాజాగా కొవిడ్‌తో 7,100మంది ఆసుపత్రి పాలయ్యారని వైద్యనిపుణులు తెలిపారు. కొవిడ్ బారిన పడ్డీ ఆసుపత్రుల్లో చేరుతున్న రోగుల సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ హెచ్చరించింది. మళ్లీ కరోనా వైరస్ కేసులు పెరుగుతుండటంతో లాస్ ఏంజిల్స్‌లో ప్రజలు మాస్కులు ధరించడం కనిపిస్తోంది. 6నెలల తర్వాత, కరోనా మళ్లీ పుంజుకోవడం ప్రారంభించిందని అట్లాంటాలోని సీడీసీ కోవిడ్ డాక్టర్ బ్రెండన్ జాక్సన్ తెలిపారు. గత కొద్ది రోజులుగా కరోనా కేసులు పెరుగుతున్నాయి, ఈ వారంలో కొవిడ్ రోగులు ఆసుపత్రుల్లో చేరుతున్నారని డాక్టర్ బ్రెండన్ చెప్పారు. వేసవికాలంలో కరోనా ముప్పు మళ్లీ ప్రారంభమైందని లాంగోన్ మెడికల్ సెంటర్‌లో మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ మార్క్ సీగెల్ చెప్పారు.

# మయన్మార్‌లో బాంబు పేలుడు

- ఒకరు మృతి, 12 మంది గాయాలు



ఆగ్నేయ మయన్మార్‌లో సోమవారం జరిగిన బాంబు పేలుడులో ఒకరు మృతి చెందగా, 12 మంది గాయపడినట్లు అధికారి తెలిపారు. థాన్విన్ వంతెన చెక్‌పాయింట్ సమీపంలో వాహనం నుండి పేలుడు సంభవించింది, కరెన్ స్టేట్ అడ్మినిస్ట్రేషన్ కౌన్సిల్‌కు చెందిన ప్రభుత్వ అధికారులు తెలిపారు. ప్రయాణీకులు, భద్రతా సిబ్బందితో సహా దాదాపు 13 మంది గాయపడ్డారని, వారిని వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంలోనే ఒకరు మరణించారని అధికారులు తెలిపారు.

# ఉక్రెయిన్‌పై అణ్వాయుధ ప్రయోగం చేయగలం..

- ట్విటర్‌లో రష్యా మాజీ అధ్యక్షుడు సంచలన ప్రకటన -



ఉక్రెయిన్‌పై దురాక్రమణకు పాల్పడిన కొత్తలో రష్యా దాడులకు ఉక్రెయిన్ వణికిపోయింది. కొంత భూభాగాన్ని సైతం రష్యా స్వాధీనం చేసుకుంది. ఉక్రెయిన్ పరిస్థితి అప్పట్లో దయనీయంగా తయారైంది. అయితే... ఉక్రెయిన్ కుంగిపోలేదు. ఎదురుదాడులకు దిగి, ధీటుగానే రష్యాకి బదులిస్తూ వస్తోంది. ఇక ఈమధ్య నాటో మద్దతుతో ఉక్రెయిన్ వరుస దాడులతో తెగబడుతోంది. రష్యా కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ నేపథ్యంలోనే రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మిద్వెదేవ్ ఒక సంచలన ప్రకటన చేశారు. ఒకవేళ తమపై కొనసాగుతున్న ఎదురుదాడుల్లో ఉక్రెయిన్ పైచేయి సాధిస్తే... తాము కీవ్‌పై అణ్వాయుధ ప్రయోగం చేయక తప్పదంటూ కుండబద్దలు కొట్టారు. "ఒకవేళ నాటో మద్దతుతో ఉక్రెయిన్ చేస్తోన్న ఎదురుదాడులు విజయవంతమై, మా భూభాగాన్ని ఆక్రమిస్తాయని భావిస్తే... అప్పుడు మేము అణ్వాయుధం వినియోగించక తప్పదని, అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో తమకు అణ్వాయుధ ప్రయోగం తప్ప మరో అవకాశం లేదన్నారు. అలా జరగకుండా ఉండాలంటే.. ఇప్పుడు జరుగుతున్న యుద్ధంలో మేమే గెలవాలని ఉక్రెయిన్ కోరుకోవాలి. అణ్వాయుధం పేలాలా? వద్దా? అనేది ఇప్పుడు మా శత్రువుల చేతుల్లోనే ఉంది" అంటూ దిమిత్రి ట్విటర్ మాధ్యమంగా వెల్లడించారు. కాగా... రష్యా స్వాధీనం చేసుకున్న కొన్ని ప్రాంతాలను తిరిగి పొందేందుకు, పాశ్చాత్య దేశాల మద్దతుతో రష్యాపై ఉక్రెయిన్ అత్యాధునిక ఆయుధాలతో ఎదురుదాడులకు దిగింది. ఈ నేపథ్యంలోనే దిమిత్రి అణ్వాయుధ ప్రయోగంపై పరోక్ష హెచ్చరికలు జారీ చేశారు.

# పాకిస్థాన్‌లో ఆత్మాహుతి దాడిలో 54కి చేరిన మృతుల సంఖ్య



పాకిస్థాన్: రాజకీయ సమావేశాన్ని లక్ష్యంగా చేసుకున్న ఆత్మాహుతి దాడి. ఈ పేలుడులో మరణించిన వారి సంఖ్య 54కి పెరిగిందని, బాధితుల్లో దాదాపు సగం మంది పిల్లలు ఉన్నారని పోలీసులు సోమవారం తెలిపారు. మరణించిన వారి సంఖ్య ఇప్పుడు 54కి చేరుకుందని ఉగ్రవాద నిరోధక శాఖ సీనియర్ అధికారి షౌకత్ అబ్బాస్ తెలిపారు. 23 మంది బాధితులు 18 ఏళ్లలోపు ఉన్నారని తెలిపారు. జిల్లా డిప్యూటీ కమిషనర్ అన్వర్ ఉల్ హక్ ఈ టోల్‌ను ధృవీకరించారు.

# సముద్రంలో ల్యాండ్ అయిన విమానం..

దక్షిణ ఫ్రాన్స్‌లోని ఫ్రెజుస్ తీరంలో ఘటన - పైలట్ స్ఫూర్తితో తప్పిన ప్రాణనష్టం

విమానం గగనంలో ఉండగా సాంకేతిక లోపంతో పైలట్ తన విమానాన్ని ఏకంగా సముద్రంలో ల్యాండిగ్ చేశాడు. ప్రయాణం మధ్యలో విమానంలో సాంకేతిక లోపం ఏర్పడితే పైలట్లు వెంటనే దగ్గర్లోని విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేస్తారు. లోపాన్ని సరిచేశాక తిరిగి బయలుదేరతారు. అరుదుగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంది. తప్పనిసరి పరిస్థితిలో మరో మార్గంలేక ఈ విధంగా చేయాల్సి వచ్చిందన్నారు. వెంటనే బీచ్ రెస్క్యూ టీమ్ స్పందించి ఆ పైలట్‌ను ఇద్దరు ప్రయాణికులను రక్షించారు. దక్షిణ ఫ్రాన్స్ లోని ఫ్రెజుస్ తీరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పైలట్‌తో పాటు ఇద్దరు ప్రయాణికులతో విమానంలో వేళ్లుతున్న సమయంలో సాంకేతిక లోపం ఏర్పడింది, విమానం ఇంజిన్ ఫెయిల్ అవ్వడంతో.. దగ్గర్లో విమానాశ్రయం లేకపోవడంతో పక్కనే ఉన్న బీచ్‌లో విమానాన్ని ల్యాండ్ చేశారు. బీచ్ లో ఉన్న పర్యాటకుల కారణంగా ప్రాణనష్టం వాటిల్లే అవకాశం ఉండడంతో సమయస్ఫూర్తిగా వ్యవహరించి సముద్రంపై దించారు. విమానం నీళ్లలో ల్యాండ్ కావడం చూసి బీచ్ లోని రెస్క్యూ బృందం అప్రమత్తమైంది. వెంటనే బోట్లని ప్రమాద స్థలానికి చేరుకుని ముగ్గురినీ రక్షించి, ఒడ్డుకు చేర్చింది. విమానం మాత్రం సముద్రంలో మునిగిపోయింది.

# 68వ అంతస్తు నుంచి పడి సాహసికుడి మృతి



అత్యంత ఎత్తైన భవనాలను ఎంతో తేలికగా అధిరోహించే ఓ సాహసికుడు ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయాడు. ఫ్రాన్స్‌కు చెందిన 30ఏళ్ల రెమీ లుసిడికి ఎత్తైన భవనాలను ఎక్కడం వెన్నతో పెట్టిన విద్య. అలాంటి రెమీ తాజాగా ఓ కాంప్లెక్స్‌ను అధిరోహించే క్రమంలో ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చింది. సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ ప్రకారం.. రెమీ లుసిడి హాంకాంగ్‌లోని ది ట్రెగంటెర్ టవర్ కాంప్లెక్స్‌ను ఎక్కేందుకు ప్రయత్నించాడు. ముందుగా సోమవారం ఉదయం 6 గంటల సమయంలో భవనం సెక్యూరిటీ వద్దకు వెళ్లి.. 40వ అంతస్తులోని తన మిత్రుడిని కలిసేందుకు వెళ్తున్నానని చెప్పి లోపలికి వెళ్లాడు. కానీ, 40వ అంతస్తులో సదరు వ్యక్తి.. లుసిడి ఎవరో తనకు తెలియదని చెప్పాడు. దీంతో సెక్యూరిటీ లుసిడిని ఆపేందుకు ప్రయత్నించగా.. అప్పటికే అతడు ఎలివేటర్‌లోపైకి వెళ్లడం మొదలు పెట్టాడు. ఈ క్రమంలో ఉదయం 7.38 సమయంలో 68వ ఫ్లోర్ లోని పెంట్ హౌస్ కిటికీ బయట చిక్కుకుపోయాడు. దీంతో అతను భయంతో కిటికీని బలంగా తన్నాడు. ఈ క్రమంలో పట్టుకోల్పోయి అక్కడి నుంచి కాలు జారి కిందపడిపోయాడు. ఈ ఘటనలో లుసిడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఘటనాస్థలిలో లుసిడి కెమెరాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో లుసిడి ఎత్తైన విన్యాసాల వీడియోలు ఉన్నాయి.


వచ్చే తరం కోసం
ఆలోచన
KIA
కష్టపడే తత్వం
రోజుకి 18 గంటలు పని
ప్రతి నిమిషం ప్రజల
సంక్షేమం కోసమే ఆలోచన
విజన్ - దూరదృష్టితో
ఆలోచనలు


వచ్చే ఎన్నిక కోసం
ఆలోచన
6 PM అయితే కనపడని CM
పబ్జీలో బిజీ కుట్రలే ఆలోచన
దొంగ ఓట్ల జాతర
విధ్వంసమే
రాజకీయం
18 గంటల నిద్ర
పెత్తందారి మనస్తత్వం